
నల్లగొండ

# వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 23, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు




## నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం పర్యటన

### ఖరారు అయిన టూర్ షెడ్యూల్


భువనగిరి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: యాదాద్రి భువనగిరి జిల్లాలో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఇలా సాగనుంది. ఉదయం 10 గంటల 30 నిమిషాలకు బేగంపేట విమానాశ్రయం నుంచి

2 లో..

# ఊపందుకున్న.. ప్రచారం




ప్రభాతవార్త, నడిగూడెం (సూర్యాపేట) : నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార హోరు ఊపందుకుంది. ప్రచార గడువు సమీపిస్తుండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు ప్రచార హోరు పెంచారు. 19 మంది అభ్యర్థులు రంగంలో నిలవడంతో ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ జిల్లాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఉపాధ్యాయులను కలిసి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ఈనెల 25 సాయంత్రం ఐదు గంటలకు ఎన్నికల ప్రచార పర్వం ముగియనుంది. ఈనెల 27న పోలింగ్ జరుగుతుంది. ఈ మేరకు అధికార యంత్రాంగం ఎన్నికల నిర్వహణలో నిమగ్నమయింది. 200 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాలను కల్పించి పోలింగ్కు ఇబ్బందులు కలగకుండా జిల్లాల కలెక్టర్లు, అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఎమ్మెల్సీ నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. సిద్దిపేట, జనగామ, హనుమకొండ, వరంగల్, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, ఖమ్మం, భువనగిరి, సూర్యాపేట, నల్లగొండ జిల్లాలు ఉన్నాయి. 12 నియోజకవర్గాల్లో 25,797 మంది ఓటర్లు ఉన్నారు. పురుషులు 15,483 మంది, స్త్రీలు 10,314 మంది ఓటర్లు ఉన్నారు. వీరంతా ఈ నెల 27న ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.



2 లో..

- మరో మూడు రోజులే ప్రచార గడువు
- హామీలు గుప్పిస్తున్న అభ్యర్థులు
- ఓటర్ల వివరాలు సేకరణ
- ఈనెల 25తో ముగియనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం
- పోలింగ్ నిర్వహణ పనుల్లో అధికార యంత్రాంగం

# సీఎం పర్యటనతోనైనా... సమస్యలు తీరేనా?

భువనగిరి, ప్రభాతవార్త : ప్రపంప ఆధ్యాత్మిక క్షేత్రంగా తిరుపతికు ధీటుగా రూపుదిద్దుకుంటున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి కొలువైన యాదాద్రి దేవస్థానం అభివృద్ధిపై పాలకుల హామీల మూటలేనా ... !వరాలు మూటలేనా అని భక్తులు విమర్శిస్తున్నారు. యాదాద్రి దేవాలయంగా జీర్ణోద్ధరణ గావించిన నాటి బీఆర్ఎస్ నుంచి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఇచ్చిన హామీలు కార్యాచరణకు దూరంగా ఉంటున్నాయి. దేవస్థానం పునఃనిర్మాణ ఘటనలో భాగంగా కీలకమైన మహాకుంభాభిషేకం సంప్రోక్షణలకు హా జరువుతున్న ముఖ్యమంత్రి రాకతో అయినా ఆలయ అభివృద్ధికి వరాల జల్లులు కురుస్తాయని భక్తులు గంపెడాశలతో ఎదురుచూస్తున్నారు.

దేవస్థానం నిర్మాణం మినహా దేవస్థానం అనుబంధ సమస్యల పరిష్కారంలో పాలకుల చిత్తశుద్ధి లోపించిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్న తరుణంలో సీఎం పర్యటనతో యేండ్ల తరబడి నుంచి ఆ నిధుల లేమీతో అర్ధాంతరంగా ఆగిపోయిన అభివృద్ధి పనులకు కనకవర్గం కురిపిస్తుందన్న ధీమాలో

- జిల్లా అభివృద్ధి వరాల జల్లులపై గంపెడు ఆశలు
- అసంపూర్తిగా ఆగిపోయిన పనులకు గ్రీన్ సిగ్నల్ లభించేనా ?
- అధికారుల పాలన నుంచి విముక్తి లభించేనా ?





2 లో..

## తెలంగాణలో తొలి బర్డ్ ఫ్లూ

# కేసు నమోదు

- నేలపట్ల గ్రామంలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ
- ఉన్నతాధికారుల విస్తృత పర్యటన.. కోళ్ల ఫారాల్లో సానిటేషన్లు..
- మొదటి విడతలో కిలో మీటర్ పరిధిలో విస్తృత చర్యలు
- 10 కిలో మీటర్ల మేర ఉన్న 115 కోళ్ల ఫారాల్లో సర్వేలెన్ జోన్గా ప్రకటించిన అధికారులు
- నిత్యం సానిటేషన్, శ్యాపింల్స్ సేకరణ..

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో గత పది రోజుల క్రితం పాశం శివ కోళ్ల ఫారంలో బర్డ్ ఫ్లూతోనే కోళ్లు మృతి చెందినట్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శనివారం నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా॥జానయ్య వెల్లడించారు.

2 లో..



## హోరెత్తిన ప్రచార జోరు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రచార గడువు దగ్గర పడుతుండడంతో అభ్యర్థులు ప్రచార వ్యూహాలు అనుసరిస్తున్నారు. హామీలు ఇస్తూ గెలవగానే పరిష్కరిస్తామని చెబుతున్నారు. ఏ సమస్యలు ఉన్న ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని అవసరమైతే ఉద్యమిస్తామని హామీ ఇస్తున్నారు. ఓటర్ల వివరాలను సేకరించారు. ఫోన్లు చేసి చెప్పున్నారు. వినూత్న ప్రచారానికి అభ్యర్థులు తెర లేపారు. విద్యారంగ అభివృద్ధికి కృషి చేస్తామని అంటున్నారు. ఐ వి ఆర్ ద్వారా వాయిస్ మెయిల్ పంపుతున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు సైతం నిర్వహిస్తున్నారు. కుల సంఘాలను కలిసి సామాజిక వర్గాల ప్రకారం ఆత్మీయ కుల సమ్మేళనాలు సైతం అంతర్గతంగా నిర్వహిస్తున్నారు. కరపత్రాలు నమూనా బ్యాలెట్ పత్రాలు ముద్రించి అభ్యర్థుల ప్రచారం చేస్తున్నారు. అభ్యర్థుల వివరాలతో పాటు చేసిన పనులు గెలిపిస్తే అమలు చేసే అంశాలను సైతం కరపత్రాలు ముద్రించి ప్రచారం వేగం పెంచారు. పింగళి శ్రీపాల్ రెడ్డి, అలుగుబెల్లి నర్సి రెడ్డి, పూల రవీందర్, హర్షవర్ధన్ రెడ్డి తదితర అభ్యర్థులు ఎవరి వ్యూహం వారు అనుసరిస్తూ ముందుకు సాగుతున్నారు. హోటల్లు రెస్టారెంట్లు అభ్యర్థుల ఎన్నికల ప్రచార వేదికలుగా మారాయి. విద్యాసంస్థలకు వెళ్లి ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. సిపిఎస్ రద్దు చేయిస్తామని పిఆర్సి అమలు విషయంలో చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలు ఒకటొకటిగా పరిష్కరించే దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తామంటున్నారు. గురుకుల పాఠశాలల సమయం ఉదయం 9 గంటలకు అమలు జరిగే విధంగా కృషి చేస్తామని అభ్యర్థులు హామీ ఇస్తున్నారు. గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతుండడంతో ఎన్నికల సిబ్బందికి ఆయా జిల్లాల స్థాయిలో కలెక్టర్లు శిక్షణ ఇచ్చారు. పకడ్బందీగా ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. పిఓ ఏపీఓ ఓ పి ఓ మైక్రో అబ్జర్వర్లు లకు శిక్షణ కూడా ఇచ్చారు. 12 జిల్లా కేంద్రాల్లో కలెక్టర్లు అదనపు కలెక్టర్లు పోలింగ్ సందర్భంగా పాటించాల్సిన నియమ నిబంధనలు తెలియజేశారు. ప్రతి పోలింగ్ కేంద్రానికి పిఓ పిఓ ఇద్దరు ఓపిఓల చొప్పున సిబ్బందిని కేటాయించారు. పిఓ పోలింగ్ కేంద్రాన్ని పర్యవేక్షించాలి. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరిగే సమయంలో సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్లు సూచించారు. రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి కూడా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పకడ్బందీగా ఎన్నికలను నిర్వహించాలని ఆదేశించారు. దీంతో ఆయా జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రాంగం బిజీగా ఉంది.

# నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం పర్యటన

(మొదటి పేజీ తరువాయి..)

ప్రత్యే కహెలికాప్ట ర్ లో బయలుదేరి 11 గంటలకు యాదగిరిగుట్ట ప్రెసిడెన్షియల్ సూట్కు చేరుకోనున్నారు.. ఉదయం 11:10నుంచి 11.20 గంటల మధ్యకాలంలో యాగశాలకు చేరుకుంటారు. 11 గంటల 25 నిమిషాల నుంచి 12 గంటల 15 నిమిషాల మధ్యలో శ్రీ స్వామి వారి బంగారు విమాన గోపుర మహా కుంభాభిషేకం సంప్రోక్షణం మహోత్సవంలో పాల్గొంటారు. 12 గంటల 25 నిమిషాల నుంచి 12 గంటల 45 నిమిషాల మధ్య దర్శనం చేసుకుని ఆశీర్వచనం పొందనున్నారు. . మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాల మధ్య కాలంలో దేవస్థానం విశ్రాంతి భవనానికి చేరుకోనున్నారు. అనంతరం 12 గంటల 50 నిమిషాల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట 30 నిమిషాల మధ్యకాలంలో ప్రెసిడెంట్ సూట్ విశ్రాంతిభవనానికి చేరుకుంటారు మధ్యాహ్నం ఒంటిగంట 45 నిమిషాలకు హెలిపాడు నుంచి తిరిగి బేగంపేట విమానాశ్రయానికి బయలుదేరుతారు. రెండు గంటల 15 నిమిషాలకు తిరిగి బేగంపేట ఎయిర్ ఫోర్ట్ నుంచి సీఎం నివాసానికి చేరుకుంటారు.

## సీఎం పర్యటనతో అయినా నర్సన్న సమస్యలు తీరేనా ?

(మొదటి పేజీ తరువాయి..)

స్థానిక నేతలు ఉన్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక ఉత్సవాల్లో క్షేత్ర సందర్శనకు వస్తూ స్వామి వారిని మొక్కుకుంటూ కోరికలు తీర్చాలంటూ వేడుకుంటున్నారే తప్ప ఆ స్వామికి ఇచ్చిన మొక్కులు (హామీలను) తీర్చడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. రైతు రుణమాఫీకు సంబంధించి ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాన్ని యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సాక్షిగా ప్రమాణం చేసి నెరవేస్తున్నా సీఎం దేవస్థాన అభివృద్ధికి శ్రీకారం చుట్టాలంటూ జిల్లా ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. ఇదిలా ఉండగా .. రెండవ తిరుపతిగా రూపుదిద్దుకుంటున్న యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే తలంపుతో గత పాలకులు శ్రీకారం చుడితే నిధుల లేమీతో అనేక సంక్షేమాభివృద్ధి పనులు అసంపూర్తిగానే ఆగిపోయాయి. రూ.30కోట్లతో ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన కాపర్ బిట్ నిర్మాణం పనులు నిధుల లేమీతో అర్ధాంతరంగానే ఆగిపోయాయి. కొండపైన బాలాలయం స్థలంలో స్వామి వారి కళ్యాణ మండపం, భక్తులకు వీలుగా వసతి గృహాల నిర్మాణానికి మైహోం సంస్థ ప్రతినిధులు ప్రారంభించిన పనులు శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. వైటీడీఏ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు యేండ్లు గడిచిపోతున్నా అసంపూర్తిగానే ఆగిపోయాయి. ఆఫీసు డిపో నిర్మాణం కోసం స్థల సేకరణ జరిగి యేండ్లు గడుస్తున్నా .. .సదరు పనులు సైతం శంకుస్థాపనలకే పరిమితమయ్యాయి. ఫిబ్రవరి 16,2023న 35.95కోట్లతో 100 పడకల ప్రాంతీయ వైద్యశాల భవన పనులకు అప్పటి వైద్యఆరోగ్యశాఖ మంత్రి శంకుస్థాపన చేసిన పనులు శిలాఫలకాలకే పరిమితమయ్యాయి. రెండేండ్లు గడిచిపోతున్నా ... 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు స్థల సేకరణకే అధికారులు పరిమితమయ్యారు. ఇదిలా ఉండగా సాగునీటి వనరులు లేక ఎడారి ప్రాంతంగా మారిన యాదాద్రి భువనగిరి జిల్లాలో సస్యశ్యామలంగా తీర్దిదిద్దేందుకు రిజర్వాయర్‌ల నిర్మాణాలకు అంకురార్పణ చేయడంతో చేయడంతో పాటు ఎత్తిపోతల పథకాలకు కోట్లాది రూపాయలు వెచ్చించి పనుల ప్రారంభానికి శ్రీకారం చుట్టింది. జిల్లాలో ప్రధానంగా సాగునీటి వనరులకు పెద్ద దిక్కు అయిన కొమరవెల్లి మల్లన్నసాగర్ నుంచి ములకలపల్లి (ప్యాకేజీ 15) నుంచి బస్వాపురం (ప్యాకేజీ 16), నృసింహసాగర్ (బస్వాపురం రిజర్వాయర్), కొండపోచమ్మసాగర్( గంధమల్ల రిజర్వాయర్)తో పాటు దేవాదుల ఎత్తిపోతల పథకం, బునాదిగాని కాలువ, ధర్మారెడ్డికాలువ, పిల్లాయిపల్లి కాలువల నిర్మాణాలను పూర్తి చేయడానికి ఆశించిన స్థాయిలో నిధులు విడుదలకు నోచుకోకపోవడంతో దశాబ్ధాలు గడుస్తున్నా నేతలు మారుతున్నా అన్నదాతల తలరాతలు మాత్రం మారడం లేదు. తలాపునే రిజర్వాయర్‌లు ఉన్నా పంటలు తడులు తడవకపోతుండడంతో పొట్ట దశల్లోనే పచ్చని పంటలు బింటలు పారి ఎండిపోవాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొంది. ప్రధానంగా నవాబుపేట రిజర్వాయర్ పైనే గంపెడు ఆశలు పెట్టుకుని గుండాల, మోత్కూరు, దేవరప్పుల మండలాల వ్యవసాయ రైతాంగం సేద్యం చేస్తే తలాపునే రిజర్వాయర్ ఉన్నప్పటికి చుక్క నీరు నిధులకు నోచుకోకపోతుండడంతో చేతికి అందివచ్చిన పంటలు నీళ్ళు లేక నోళ్ళు తెరిచి ఎండిపోతున్నాయి. నేటి సీఎం పర్యటనతో అయినా నిధుల లేమీతో అర్ధాంతరంగా ఆగిపోయి బొందలుగా మారిన సాగునీటి కాలువల పునఃరుద్ధరణకు నిధులు మంజూరు చేస్తారని ఈ ప్రాంత వ్యవసాయ రైతాంగం ఆశగా ఎదురుచూస్తున్నారు. ప్రధానంగా రామన్నపేట మండలం పరిధిలోని సెప్టెంబర్ 29,2023న రూ.7కోట్ల నిధులతో అప్పటి వైద్యఆరోగ్య శాఖ మంత్రి 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన పైసా పని ముందుకు సాగలేదు. కోట్లాది రూపాయలతో పోచంపల్లి, ఆలేరు, మోత్కూరు, చౌటుప్పల్, మున్సిపాలిటీ కేంద్రాల్లో సమీకృత మార్కెట్‌యార్డుల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసి యేండ్లు గడిచిపోతున్నా నిధులు లేక నిర్మాణాలు అర్ధాంతరంగానే ఆగిపోయి ఉత్సవ విగ్రహంలా దర్శనమిస్తున్నాయి. పోచంపల్లి, బీబీ నగర్, భువనగిరి మండలాల్లో కోట్లాది రూపాయలతో నిర్మించిన డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలు నిర్మించి శిథిలావస్థకు చేరుకున్న క్రమంలో దాపురించిన అటువైపు అధికారులు దృష్టి సారించి ఇండ్లు లేని నిరుపేదలకు దృష్టిసారించకపోతున్న తీరు పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేటి సీఎం పర్యటనతో అయినా దశాబ్ధాల తరబడి నుంచి కోట్లాది రూపాయల విలువ చేసే అభివృద్ధి పనులు నిధుల లేమీతో అసంపూర్తిగా ఆగిపోయి ఉత్సవవిగ్రహాలుగా దర్శనమిస్తున్న సాగునీటి వనరులకు శాశ్వత పరిష్కారం లభించేలా వరాలు జల్లులు కురిపిస్తారని ఆశగా ఎదురుచూస్తున్నారు.

# ఎస్ఎల్ బీసీ టన్నెల్ ప్రమాద సంఘటన స్థలాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

దేవరకొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్ బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరథ్ చంద్ర పవార్ లు శనివారం సందర్శించారు. ప్రమాదం జరిగిన తీరు, ప్రమాదం జరగడానికి గల కారణాలు, తదితర వివరాలను వారు అక్కడ ఉన్న ఇంజనీర్లు, ప్రమాదం నుండి బయటపడ్డ వారితో అడిగి తెలుసుకున్నారు. దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ఏసిపి మోనిక ఇతర అధికారులు ఉన్నారు.

## తెలంగాణలో తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి..)

బర్డ్ ఫ్లూ సోకుతున్న తరుణంలో గత పది రోజుల క్రితం కోళ్ల ఫారంలో మృతి చెందిన కోళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి శాంపిల్స్‌ను పంపించారు. అక్కడి నుంచి భోపాల్‌లో ఉన్న ల్యాబ్‌లో సైతం నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత శనివారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేలపట్ల గ్రామంలో మృతి చెందిన కోళ్లకు బర్డ్ ఫ్లూ సోకిందని నిర్ధారించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాల మేరకు శనివారం డా॥జానయ్యతో పాటు చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, అదనపు డిఎంహెచ్ఓ డా॥ యశోదతో పాటు మండల స్థాయి అధికారులు నేలపట్ల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేలపట్ల





గ్రామంలోని సదరు కోళ్ల ఫారంతో పాటు కిలో మీటర్ పరిధిలో గల మిగతా కోళ్ల ఫారాల్లో సైతం కోళ్లు లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయా కోళ్ల ఫారాల్లో నిల్వ ఉన్న కోళ్ల దానా, కోళ్ల పేడలను యంత్రాల సహాయంతో పెద్ద గోతులు తీసి పూర్తిగా అందులో వేసి పూడ్చివేశారు. మందోజు శంకరయ్యకు చెందిన కోళ్ల ఫారంలో 32 బస్తాల దానా, పాశం శివకుమార్‌కు చెందిన కోళ్ల ఫారంలో 9 బస్తాల దానాలను పూర్తిగా గోతులు తీసి పాతి పెట్టారు. ఇలా పాతిపెట్టిన దానాకు కిలోకు 25 చొప్పున పరిహారం అందించడం జరుగుతుందన్నారు. మొదటి విడతగా కిలో మీటర్ పరిధిలోని కోళ్ల ఫారాల్లో సైతం పూర్తిగా సానిటైజర్‌తో సానిటేషన్ చేయించారు. గ్రామంలో సైతం నాటుకోళ్లు పూర్తిగా చంపివేయాలని, ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. పంచివేసిన కోళ్లకు పరిహారంగా పిల్లలకు రూ.40, పెద్ద కోళ్లకు రూ.140 చొప్పున పరిహారం ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందుకోసం ఈ ప్రాంతంలో 6 టీంలను ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో బర్డ్ ఫ్లూను ప్రాథమిక దశలోనే అంతం చేయడం కోసం గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి నాటుకోళ్లు, కోళ్ల ఫారాల్లో సైతం కోళ్లు, ఇతర దానా, పేడ లేకుండా చేయడం జరుగుతుందన్నారు. రెండో విడతగా 10 కిలో మీటర్ల పరిధిని ప్రకటించి అందులో ఉన్న 115 కోళ్ల ఫారాల ప్రాంతాల్లో సర్వేలెన్ జోన్‌గా ప్రకటించి నిత్యం సానిటేషన్ చేయడంతో పాటు నిత్యం శ్యాంపిల్స్ సేకరించడం జరుగుతుందన్నారు. వరుసగా రెండు నెలల పాటు ఎలాంటి పాజిటీవ్ కేసులు రాని పక్షంలో తిరిగి ఫ్రీ జోన్‌గా ప్రకటించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డా॥పృద్వీరాజ్, ఆర్ఐ సుధాకర్‌రావు, ఎంపిఓ అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సొమ్ము కాజేసిన దొంగల అరెస్టు

**దొంగలను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై నవీన్ కుమార్ టీంకు జిల్లా ఎస్పీ అభినందనలు**

**అపరిచితుల నుండి అజాగ్రత్తగా ఉండొద్దు**

**కోదాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రెడ్డి**



**అనంతగిరి ఫిబ్రవరి 22 ప్రభాత వార్త:** రైతు వద్ద నుండి డబ్బులు కాజేసి పరారీ అయిన దొంగలను అదుపులోకి తీసుకున్నట్లు కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి తెలిపారు. శనివారం కోదాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ రజిత రెడ్డి మాట్లాడుతూ మండల పరిధిలోని గొండ్రియల గ్రామానికి చెందిన కొండబాల పుల్లయ్య అనే ఈ నెల 18 మంగళవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లోని వడ్ల వ్యాపారి వద్ద 100 వడ్ల బస్తాలను అమ్ముకొని వచ్చిన రూ.లక్ష 70 వేల 817 లను తన ఎక్సెల్ బైక్ పై గ్రామానికి బయలుదేరగా ఈ క్రమంలో మార్గం మధ్యలోని శాంతినగర్ గ్రామ శివారులో జగ్గయ్యపేటకు చెందిన ముగ్గురు వ్యక్తులు సదురు రైతుని అడ్డగించి తను వద్దనుండి డబ్బులు లాక్కొనే ప్రయ్నత్నలో సదురు రైతుపై దాడి చేసి డబ్బులు లాక్కొని పరారీ కాగా బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తమ పర్యవేక్షణలో అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ టీం రంగంలోకి దిగి చాకచక్యంగా వ్యవహరించి దొంగలని అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు.నిందితులు గతంలో అక్షయ తనం దొంగతనాలు గంజాయి కేసుల్లో నిందితులుగా ఉన్నారని,చిల్లర దొంగతనాలు చేస్తూ రోడ్లపై తిరగడమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. నిందుతల నుండి స్కూటీ, 2 మొబైల్స్, నగదు లక్షా 70 వేలు స్వాధీనం చేసుకున్నట్లు పోర్కొన్నారు.నిందితులను న్యాయస్థానం ముందు హాజం పరచడం జరిగిందని అన్నారు.రైతు వద్ద నుంచి డబ్బుని దొంగలించిన నిందితులను అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్ తో పాటు టీం వ్యవహరించిన తీరును జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారని ఈ సందర్భంగా వారికి మా తరుపున అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు.గుర్తు తెలియని వ్యక్తులు పట్ల జాగ్రత్త వహించాలని అనుమానం ఉన్న వ్యక్తులకు పై వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా సీఐ రజిత రెడ్డి కోరారు.యువత చెడు వ్యసనాలకు బానిసై దొంగతనాలకు పాల్పడి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకోనీ కటకటాల పాలవద్దని సూచించారు.

## నేరాలు-దారుణాలు

## కృష్ణా జలాలను తరలిస్తున్న పట్టించుకోరా: ఎమ్మెల్సీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాత వార్త, ఫిబ్రవరి 22:*



కృష్ణా జలాలను తరలిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం హాలియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేనటువంటి విధంగా నాగార్జున సాగర్ డ్యాం మీద సిఆర్పిఎఫ్ బలగాలను పెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుకూలంగా నిర్ణయాలు జరుగుతున్నాయన్నారు. కృష్ణ జలాల విషయంలో రాష్ట్ర పునర్విభజన జరిగినప్పుడు ఆంధ్ర ప్రాంతానికి ఎంత, తెలంగాణ ప్రాంతానికి ఎంత అని తాత్కాలిక ఒప్పందం చేశారు, దాన్ని ఉల్లంఘించి ఈ రోజు ఆంధ్ర ప్రాంతం వారు కేంద్ర ప్రభుత్వం సహకారంతోటి కె ఆర్ ఎం బి ని మభ్యపెట్టి నీటిని తీసుకోవడం జరుగుతుందన్నారు. మాజీ నీటి పారుదల శాఖ మంత్రి, జిల్లా మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ప్రెస్ మీట్ లో ఈ అంశాన్ని లేవనెత్తిన తర్వాత రాష్ట్రప్రభుత్వం అప్పటికప్పుడు లేక తయారుచేసి కె.ఆర్.ఎం.బికి పంపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూడా 11 వేల క్యూసెక్కుల నీరు ఆంధ్ర ప్రాంతానికి వెళ్తూనే ఉన్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. మన జిల్లాకు నీటిపారుదల శాఖ మంత్రి ఉన్నప్పటికీ నీటి కష్టాలు తప్పడం లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షన ఎలాంటి పోరాటాల కైనా సిద్ధమని తెలంగాణ సమస్యలపై మాట్లాడే దమ్ము, ధైర్యం కాంగ్రెస్, బిజెపిలకు లేవన్నారు. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

# ఏళ్ళ నాటి వృక్షం పై గొడ్డలి వేటు

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 22*





పచ్చని చెట్లుప్రగతికి మెట్లు అని ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఉంటే ఒక ప్రభుత్వ అధికారే దశాబ్దాల కాలం నాటి భారీ వృక్షాన్ని నేలమట్టం చేయడం స్థానికంగా ఉన్న పర్యావరణ ప్రేమికులను బాధించింది .నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక ఆఫీసర్స్ క్లబ్ లో ఉన్న దశాబ్దాల కాలం నాటి వృక్షం నేలమట్టమయింది ఎన్నో ఏళ్లకాలం నాటి చెట్టు ఆనవాళ్లను కోల్పోయింది కాలని వాసులకు స్వచ్ఛమైన గాలిని నీడను అందించే దశాబ్దాల కాలం నాటి వృక్షం ఇప్పుడు ఒక అధికారి నిర్లక్ష్యం కారణంగా నేలకొరిగింది. వివరాల్లోకి వెళితే స్థానిక మాజీ వైస్ చైర్మన్ మందా రఘువీర్ తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఏఈగా పనిచేస్తున్న నరసింహామూర్తి ప్రాజెక్టు నిర్మాణానికి ముందు నుంచి ఉన్న ఈ చెట్టును నరికి వేశారని ఎందుకు దానికి నరుకు తున్నారని అడిగితే తాము ఆడుకుంటుంటే అడ్డు వస్తుందన్న ఉద్దేశంతోటి నరికి వేస్తున్నట్లు సమాధానం చెప్పాడని అన్నారు. దశాబ్దాల కాలంగా ఎంతోమంది ఏ ఈ లు, డి ఇ లు, ఎస్సీలు, ఈ క్లబ్బుతో తమకు ఉన్న అను బంధాన్ని గుర్తు చేస్తూ దశాబ్దాల కాలంగా ఎవరికి అడ్డురా నీ వృక్షం నీకెలా అడ్డమొచ్చిందని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని నిర్లక్ష్యం గా సమాధానం చెప్పారని అన్నారు. భారీ వృక్షాన్ని తొలగించాలంటే అటవీ శాఖ అనుమతి తప్పని సరి. అటవీశాఖ అనుమతి లేకుండా వృక్షాన్ని తొలగించ్నట నేరమని చెప్పినా కూడా వినకుండా దాన్ని తొలగించడం జరిగిందని అన్నారు. దీనితో మాజీ వైస్ చైర్మన్ అతనిపై చర్య తీసుకోవాలని అటవీ శాఖకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగిందని ఈ ఫిర్యాదును పరిగణలోనికి తీసుకొని అటవీశాఖ తప్పకుండా అతనిపై చర్య తీసుకుంటుందని హామీ ఇచ్చినట్లు ఆయన అన్నారు

## గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 22*

రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో ఐదవ తరగతిలో ప్రవేశానికి నిర్వహిస్తున్న ప్రవేశ పరీక్షకు సాగర్ బీసీ స్కూల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం బీసీ గురుకుల పాఠశాల లో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు 239 విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు ఈ పరీక్ష ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు నిర్వహిస్తామని అభ్యర్థులు 10 గంటలకు నుంచి పరీక్షలకు అనుమతిస్తామని తెలిపారు అభ్యర్థులు పరీక్షకు అవసరమైన సామగ్రిని మాత్రమే తెచ్చుకోవాలని

## పూసల పాడులో ఉపాధి హామీ కూలి మృతి.


*మాడుగులపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త.*



మండలం లోని,పూసలపాడు గ్రామ పంచాయితీ పరిధిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద, పని చేస్తున్న అదే గ్రామానికి చెందిన కూలీ, సుద్దుల నర్సమ్మ, భర్త గురువయ్య, వయస్సు (60) శనివారం నాడు మధ్యాన్నం సమయం లో మరణించి నట్లు స్థానికులు తెలిపారు. గుండె పోటు కారణంగా చనిపోయి ఉండవచ్చు అని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు, తోటి కూలీల తో పాటు పనిచేస్తూ నె అప్పటి వరకు మంచిగానె పని చేసిందని అనుకోకుండా ఇలా జరగడం తో,తోటి కూలీలు, కుటుంబ సభ్యులు శోకసంద్రం ఉన్నట్లు స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ కోటిరెడ్డి


*హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 22:*



అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ డైరెక్టర్ ఊట్టురి శ్రీనివాస్ రెడ్డి తండ్రి ఊడ్తూరి రాంరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వారి పార్థీవ దేహానికి ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి శనివారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు కొత్తపల్లి మాజీ సర్పంచ్ తేరా రాఘవ రెడ్డి, బి.ఆర్.యస్ పార్టీ నాయకులు పంగా లక్ష్మణ్ యాదవ్, మాజీ పిఏసియస్ ఛైర్మన్ పోశం వెంకట్ రెడ్డి, కొత్తపల్లి పిఏసీయస్ డైరెక్టర్ ఊడ్తూరి నర్సిరెడ్డి, అలుగుల రమణారెడ్డి, కర్ణ నర్సిరెడ్డి, ముజ్జా రామకృష్ణ, కుక్కడల ఆంజనేయులు, నామిని సుధాకర్, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మాతంగి యాదయ్యను పరామర్శించిన ప్రసన్నరాజ్

*కట్టంగూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాతంగి యాదయ్య ఆరోగ్యం సరిగా లేకపోవడంతో హాస్పిటల్ లో ట్రీట్మెంట్ తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నల్లగాటి ప్రసన్న రాజ్ మాతంగి యాదయ్య ఇంటికి వెళ్లి, యోగ క్షేమాలు అడిగి, ఆరోగ్యం జాగ్రత్తగా చేసుకోమని చెప్పి, తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వీరి వెంట టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు ఊట్కూరి ఏడుకొండలు, కట్టంగూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ నూక సైదులుయాదవ్, టిఆర్ఎస్ జిల్లా నాయకులు గుండాల మల్లేష్ గౌడ్, మేడి ఈదయ్య, మేకల రమేష్, మేడి వెంకన్న, మేకల చిన్న ఈదయ్య, అడమయ్య, రాములు, నర్సింహ, వెంకన్న, సాలయ్య, మహేష్, శివశంకర్ ఉన్నారు.

## పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలి

**కట్టంగూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న బిజెపి బలపరిచిన అభ్యర్థి పులి సరోత్తమ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు శనివారం మండలంలోని కలిమేర గ్రామంతో పాటు వివిధ గ్రామాల్లోని ఉపాధ్యాయులను కలిసి ప్రచారం నిర్వహించారు.



ఈ సందర్భంగా సర్వోత్తమ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కట్టంగూర్ మండల బిజెపి అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, బిజెపి జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, మండల నాయకులు పోలోజు జలేంద్రాచారి, బూత్ కమిటీ అధ్యక్షులు గంజి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ కవలల దినోత్సవం

**కోదాడ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కట్ట సాయి భవాని మెమోరియల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం కవల పిల్లల తల్లిదండ్రుల అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినీలకు పరీక్షా సామాగ్రినీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు చలిగంటి రామారావు, కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ కవల పిల్లల దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏడాది ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. మార్చి రెండవ తారీకున పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి 120 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట సాయి భవాని మెమోరియల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ స్వరూప రాణి, జయ పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, కవల పిల్లల తల్లిదండ్రులు రామారావు, సత్యనారాయణ చారి, అహమద్, చంద్రకాంత్ స్వామి, సురేష్, గోపవరపు మహేష్, చల్లా నటరాజ్, శరత్ కుమార్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఎండుతున్న పొలాలకు నీరు అందించాలి


**మునగాల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



సూర్యాపేట జిల్లాలోని మునగాల, పెన్ పహాడ్ ,చివేంల, మోతే మండలాలలో వరిపైరు సేద్యం చేసిన ఎండుతున్న వరి పంటలకు నీరు అందించేలా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తక్షణమే కృషిచేసి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీళ్లు విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని బిఆర్ఎస్ మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం మునగాల ,వెంకటరాంపురం, నేలమర్రి గ్రామంలో ఎండిపోతున్న పంట పొలాలను ఆయన పరిశీలించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సాగునీళ్ళు అందించి, సూర్యాపేట జిల్లాలో మెట్ట ప్రాంతంలో వేలాది ఎకరాల్లో వరి పంట సేద్యం చేసి లక్షల టన్నుల ధాన్యాన్ని పండించారన్నారు. రైతులు నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వేలాది ఎకరాల్లో సేద్యం చేసిన వరిపంట కళ్ళ ముందు ఎండిపోతుంటే పశువులను మేపుతూ, గొల్ల కురుమలకు వరి పంటను మేపేందుకు తమ భూమిని అప్పచెబుతూ కన్నీరు మున్నీరవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, మునగాల మండల పరిధిలో తాడువాయి, వెంకటరాంపురం, నేలమర్రి, ఈదులవాగు తండా, రేపాల, సీతానగరం, నరసింహుల గూడెం మాధవరం, గ్రామాలలో స్థానిక రైతులు వేలరూపాయలు పెట్టుబడి పెట్టి విత్తనాల ఒడ్లు, నాటు కూళ్ళు, ట్రాక్టర్ కిరాయిలు, పురుగుమందులకు హెచ్చించి ఆర్థికంగా నష్టపోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే శ్రీరాంసాగర్ ద్వారా నీళ్లు విడుదల చేయాలని, లేకపోతే వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగి రైతులు ఆర్థికంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. కెసిఆర్ ని తిట్టడమే పనిగా పెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ శాఖల మంత్రులు మాటలు పక్కనపెట్టి చేతల్లో సాగునీరు విడుదల చేసి పంటలు కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

**నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



202425 విద్యా సంవత్సరానికి గాను గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను నేడు ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి తెలిపారు. పాఠశాలలో 520 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు. గంట ముందుగానే విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తామని తెలిపారు. హాల్ టికెట్, బాల్ పాయింట్ పెన్, పరీక్ష ప్యాడ్ తప్పనిసరిగా తీసుకొని ప్రవేశ పరీక్షకు హాజరుకావాలని కోరారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విద్యుత్తు, మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ప్రవేశ పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు.

# గురుకుల విద్యా వ్యవస్థ బలోపేతం

**నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వము గురుకుల విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు బాణాల నాగరాజు అన్నారు. స్థానికంగా శనివారం జరిగిన పేరెంట్స్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందజేస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు కూడా ప్రభుత్వము ఏర్పాటు చేస్తుందని పేద విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారన్నారు.ఐదవ తరగతి లో చేరేందుకు నేడు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నందున విద్యార్థులను సకాలంలో తీసుకొచ్చి పరీక్షలు రాసేలా తల్లిదండ్రులు చూడాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నందున దరఖాస్తులు చేసిన విద్యార్థులు అందరూ హాజరై పరీక్ష రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ ఉపాధ్యక్షుడు వీరస్వామి, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ పరిశీలన



**మునగాల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఫిబ్రవరి 27న నిర్వహించనున్న ఎన్నికకు సంబంధించి మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాన్ని కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పోలింగ్ కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని పోలింగ్ కేంద్రంలో అన్ని రకాల వసతులు ఏర్పాట్లు ఉండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ ఆంజనేయులు, ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా విత్తే వరి సాగుతో రైతులకు అధిక దిగుబడులు

**మునగాల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**



వరిలో డ్రం సీడర్ , వెదజల్లే పద్ధతులతో (నేరుగా విత్తే వరి సాగు) అధిక దిగుబడులు పొందవచ్చని కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్తడి నరేష్ తెలిపారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు పై చేసే రైతులకు వరి లో డ్రం సీడర్ , వెదజల్లే పద్ధతుల వరిలో డ్రోన్ ద్వారా కలుపు మందు పిచికారిపై శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులును రైతులకు వివరించారు. నేరుగా వరి విత్తనం ద్వారా కూలీల సమస్యను అధికమించవచ్చును అని తెలిపారు. రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడును సాధించవచ్చున్నారు. ప్రతి రైతు నూతన పద్ధతి ద్వారా వరి సాగు చేసి వ్యవసాయ రంగంలో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కే . వి.కే శాస్త్రవేత్తలు డి.నరేష్, ఎ.కిరణ్, మండల వ్యవసాయ అధికారి బి .రాజు. యంగ్ ప్రొఫెషనల్ జి.సంతోష్, వ్యవసాయ విద్యార్థినిలు రైతులు అరవింద్, సురేందర్ రెడ్డి, వెంకటరమణారెడ్డి , సత్యనారాయణ, దిలీప్ రెడ్డి తదిరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయానికి సహకరించాలి

విద్యుత్ ఏఈ సీతారాం

**అనంతగిరి ఫిబ్రవరి 22 ప్రభాత వార్త:** విద్యుత్ అంతరాయానికి ప్రజలందరూ సహకరించాలని ఏఈ సీతారాం ఓ ప్రకటన ద్వారా కోరారు. అనంతగిరి సబ్ స్టేషన్ పరిధిలో గల అనంతగిరి ఖానాపురం గ్రామాల్లో 11 కెవి అనంతగిరి ఇండస్ట్రియల్ ఫీడర్ పై చెట్టుకొమ్మలు తొలగించే క్రమంలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడు తుందని ప్రజలందరూ విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# ఇంటి పన్ను బహిష్కరిస్తాం

**నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



నడిగూడెం మండలం వేణుగోపాలపురం గ్రామంలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు శనివారం ఎంపీడీవో సంజీవ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. గత ఐదు నెలలుగా గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని పేర్కొన్నారు. సమస్యను పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. గ్రామంలో సమస్యలు తిష్ట వేస్తున్నా గ్రామ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఇంటి పన్నును బహిష్కరిస్తామని వివరించారు. రెండు రోజుల్లో గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తామని ఎంపీడీవో హామీ ఇచ్చారు. రేఖ వంశీ, నేసిన సురేష్, రిసికేశ్, సిద్దు, బోసు తదితరులు పాల్గొన్నారు.

# బియ్యం విరాళం

**నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన మామిడి విక్రమ్ ఇటీవల మృతి చెందగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్ శనివారం మృతుని కుటుంబ సభ్యులకు 25 కేజీల బియ్యం నూనె డబ్బాను విరాళంగా అందజేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లపు తిరుమలేష్, గుంజ తిరుమలేష్, బాలేమియా, మురళి, పల్లపు నాగరాజు, దేవరంగుల రాము, ఎల్లయ్య, రాజశేఖర్, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

*బీబీనగర్, ప్రభాతవార్త*

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం సుప్రభాత సేవతో ప్రారంభమయ్యాయి. మూడు రోజులు జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం బ్రహ్మోత్సవాంగ గణపతి పూజ, అంకురార్పణ, అఖండ దీపారాధన, స్వామి వారి అభిషేకము నిర్వహించారు. శ్రీ లింగ బసవేశ్వర స్వామి అభిషేకంతో పాటు దేవాలయంలో వేంచేసి ఉన్న క్షేత్రపాలకుడైన శ్రీ ఆంజనేయ స్వామి అభిషేకం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు సేవ, ఎదుర్కోలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులు



సూచించారు. అంతకుముందు కలెక్టర్ హనుమంతరావు, ఆర్డీవో కృష్ణారెడ్డి లకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీధర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఈవో జి. నరేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ సందీగారి బస్వయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఆల్వ గోపాల్ రెడ్డి, ఆలేటి బలరాం, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగోని భాస్కర్ గౌడ్, గోరుకంటి సుజాత, అర్చకులు రామ్ సింగ్, పుణ్యాసింగ్, ఎలమంచి రాజశేఖర్ శర్మ ప్రభుత్వ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెరిగేలా కృషి చేయాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని పడమటి సోమారం ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఉపాధ్యాయుల యొక్క హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి ఎంతమంది స్టాఫ్ ఉన్నారు, ఎంతమంది సెలవులో వెళ్ళారని అడిగితెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏం వండుతున్నారని అడిగి తెలుసుకోని వారికి మంచి భోజనం అందించాలని , మంచి న్యూట్రిషన్ భోజనం పెడితేనే విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరిగి మంచిగా చదువుతారని తెలిపారు. విద్యార్థులకు గణితం లో టేబుల్స్ బాగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య



ఎక్కువగా పెంచే విధంగా చూడాలని, విద్యార్థులకు డిజిటల్ క్లాసులో ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, చదివించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపరులను ఆదుకోవాలి



*బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయిన గొర్రెల కాపరులకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు దయ్యాల నర్సింహ్మా కోరారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాఘవాపురం గ్రామానికి చెందిన గొర్రెల కాపరి తెల్జీరి నర్సింహ్మా కు చెందిన సుమారు లక్ష 70 వేల విలువగల 17 గొర్రెలను వీధి కుక్కలు దాడి చేసి చంపాయని తెలిపారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలు స్వైరవిహారం చేసి గొర్రెలను మేకలను చంపుతున్నాయని తెలిపారు. అధికారులకు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లిస్తూ నూతనంగా దొడ్డు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బండారు శ్రీరాములు, మండల గౌరవ అధ్యక్షులు గంగాదేవి జంగయ్య, మండల కార్యదర్శి కడెం బీరప్ప, భర్మ గణేష్, తెల్జీరి మధు ఉన్నారు.

# ఘనంగా చింతల జన్మదిన వేడుకలు

*బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం టైగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డిని ఘనంగా సన్మానించి కేక్ కట్ చేశారు. మండల కేంద్రంలో భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ రాష్ట్ర చైర్మన్ పంజాల సురేష్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు మల్లగారి శ్రీనివాస్, బెండ ప్రవీణ్, పంజాల సదానంద గౌడ్, సురేష్ నాయక్, సాగర్ నాయక్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు అనూహ్య స్పందన

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*

పట్టణ కేంద్రంలోని కృషి ఐటిఐ కళాశాలలో శనివారం కృషి ఐటిఐ, పారామెడికల్ ఇన్స్టిట్యూట్ నిర్మాణ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన జాబ్ మేళాకు అనూహ్య స్పందన వచ్చిందని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ జాబ్ మేళాకు అర్హత ఉన్న 120 మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేశామని అన్నారు. ఎక్కువ అభ్యర్థులు మహిళలే కావడం గమనార్హం, జాబ్ మేళాలో వెయిటింగ్ లిస్టులో ఉన్న 200 మంది తోపాటు మిగతా వారికీ తదనంతరం జరిగే జాబ్ మేళాలలో ఉద్యోగాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫార్మా రంగంలో ఎవరైనా ఉద్యోగం రాని వారు ఉంటే వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి ఉద్యోగాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని నిర్మాణ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ సంపత్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, స్ట్రైకర్ ఎలక్ట్రికల్స్, పవన్ మోటార్స్, హెచ్ ఆర్ కొ కంపెనీ, బెల్ స్టార్, క్రాఫ్ట్ టెక్ కో ఐటి సొల్యూషన్స్, ఏవీఎస్ డాటా సర్వీసెస్ కంపెనీలకు సంబంధించిన హ్యూమన్ రిసోర్స్ పర్సన్స్, ప్లేస్మెంట్ ఆఫీసర్స్, సీఈవో, కృషి ఐటిఐ ప్రెస్మెంట్ ఆఫీసర్లు రమేష్, శ్యామ్, యాకుబు, శ్రావణ్ రెడ్డి లు పాల్గొన్నట్లు తెలిపారు.

# ఆలయాల వద్ద ఉచిత న్యాయ సేవా కేంద్రాలు ఏర్పాటు

*భువనగిరి రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



:జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం భువనగిరిలోని స్వర్ణగిరి, యాదగిరిగుట్ట ఆలయాల వద్ద న్యాయ విజ్ఞాన సదస్సు స్టాల్లను న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జి కార్యదర్శి, భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి ఉషశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత న్యాయ సేవలు, సలహాలను పొందవచ్చని దీనికిగాను టోల్ ఫ్రీ నెంబర్ 15100 సంప్రదించాలని, న్యాయసేవధికార సంస్థ కరపత్రాలను పంపిణీ చేశారు. స్వర్ణగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శంకర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజశేఖర్, నాగరాజు, యాదగిరిగుట్టలో చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జైపాల్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ సాయి శ్రీనివాస్ అందుబాటులో ఉంటారని తెలిపారు.




# విద్యార్థుల ఉత్తీర్ణశాతం పెరిగేలా కృషి చేయాలి

*బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



:పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరిగేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఆదేశించారు. మండలంలోని పడమటి సోమారం ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలో ఉపాధ్యాయుల యొక్క హాజరు రిజిస్టర్ను తనిఖీ చేసి ఎంతమంది స్టాఫ్ ఉన్నారు, ఎంతమంది సెలవులో వెళ్ళారని అడిగితెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏం వండుతున్నారని అడిగి తెలుసుకోని వారికి మంచి భోజనం అందించాలని , మంచి న్యూట్రిషన్ భోజనం పెడితేనే విద్యార్థుల జ్ఞాపక శక్తి పెరిగి మంచిగా చదువుతారని తెలిపారు. విద్యార్థులకు గణితం లో టేబుల్స్ బాగా నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా పెంచే విధంగా చూడాలని, విద్యార్థులకు డిజిటల్ క్లాసులో ప్రొజెక్టర్ ద్వారా పాఠాలు నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలకు వెళ్లే వారిని ప్రభుత్వ పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, చదివించి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరించిన ఎంపీ చామల

*రామన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

మండలంలోని నిదానపల్లి గ్రామంలో ఈనెల 26 నుండి మార్చి ఒకటి వరకు జరగనున్న శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను శనివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణకు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తులు బ్రహ్మోత్సవాలకు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపను పొందాలని ఆకాంక్షించినట్లు గ్రామ తాజా మాజీ సర్పంచ్ గుతా నర్సిరెడ్డి తెలిపారు. వీరి వెంట గుత్తా శ్రీనివాస్ రెడ్డి కట్టంగూరి ప్రసాద్ బొడ్డుపల్లి సాయి కొండా వెంకటేష్ పబ్బతి చింటూ గౌడ్, కడారి రాజశేఖర్ బొడ్డుపల్లి మహేష్ ఉన్నారు



# రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

*రామన్నపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

రజక వృత్తిదారుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించి సంక్షేమ పథకాల్లో రజకులకు ప్రాదాన్యత కల్పించాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటి సభ్యుడు పొన్న ఉప్పలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మునిపంపుల గ్రామంలో శనివారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడిన రజక వృత్తిదారులకు రాష్ట్ర బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించి ఇల్లు లేని రజకులందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వాలని రజక వృత్తిదారులకు మోడరన్ సాంకేతిక వృత్తి పరికరాలు ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారులు సిరిసినగండ్ల నరసింహ, దావనూరి పిచ్చయ్య, గంప పద్మ, సిరిసనగండ్ల నర్సమ్మ, దామెర వంశీ, బాసవాడ ఎలందర్, పొన్న అండాలు, పొన్న సాయమ్మ, గంప వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో రోడ్డు వెడల్పు పనులను పరిశీలించిన

..ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

....త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

...లింకు రోడ్లు 60 ఫీట్ల వెడల్పు చేయాలి

....కాంట్రాక్టర్‌కు పలు సూచనలు

**చండూరు,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలో నిర్మిస్తున్న రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. రోడ్డు పనులను శనివారం ఆయన పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. రోడ్డు వెడల్పులో భాగంగా విద్యుత్ స్తంభాలను షిఫ్ట్ చేసి త్వరగా పనులు పూర్తి చేయాలని అన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని చండూరు పట్టణ ప్రధాన రహదారికి వివిద గ్రామాలనుండి కనెక్ట్ అయ్యు లింకు రోడ్లను చండూరు మున్సిపాలిటీ వరకు 60 ఫీట్ల వెడల్పు రోడ్డుగా మార్చాలని, దీనికి సంబందించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సంబందిత అధికారులను ఆదేశించారు. అదేవిదంగా చండూరు పట్టణంలో వివిద ప్రాంతాలలో జరుగుతున్న రోడ్డు పనులను ఆయన కాలినడకన తిరుగుతూ పరిశీలించారు. చండూరు పట్టణ సెంటర్‌లో వాణిజ్య భవనాలవద్ద,, బస్టాండ్ నుండి కనగల్ వైపు శివారు ప్రాంతంవరకు రోడ్డు వెడల్పు పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. రోడ్డు డివైడర్ మద్యలో పచ్చగడ్డి లాన్‌తోపాటు అందమైన చెట్లను పెంచేలా నిర్మాణం జరగాలన్నారు.



భవిష్యత్తు అవసరాల దృష్ట్యా రోడ్డు వెడల్పు పనులతోపాటు ఇతర మౌలిక సదుపాయాలను కల్పించి చండూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా మన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజీ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్నయాదవ్, ట్రస్మా జిల్లా నాయకులు కోడి శ్రీనివాసులు, రెండోవార్డు మాజీ కౌన్సిలర్ మంచు కొండ కీర్తి సంజయ్, మాజీ సర్పంచులు కలిమికొండ పారిజాత జనార్ధన్, నల్లగంగి మల్లేశం, నాయకులు గండూరి జనార్ధన్, భీమనపల్లి శేఖర్, ఇరిగి వంకటేశం, కల్లెట్ల మారయ్య, కారింగు రామ్మూర్తి, పాల్గొన్నారు.




## మాజీ సర్పంచ్ కుమారుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

మర్రిగూడ,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:



వట్టిపల్లి మాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు కుమారుడు ఎడ్ల పవన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం ఆయన హైద్రాబాద్ బిఎన్‌రెడ్డి నగర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆసుపత్రికి చేరుకొని పవన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించా లని డాక్టర్లకు సూచించారు. అనంతరం ఎడ్ల శ్రీరాములును పరామర్శించి మనోధైర్యం కలిగించారు. భగవంతుడి దయ వల్ల పవన్ ఆరోగ్యం కుదుట పడుతుందని, ఎలాంటి ఆంధోళన చెందవద్దని శ్రీరాములు కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఆయన వెంట మాజీ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, సహకార సంఘం చైర్మన్ బాల నరసింహ, సీనియర్ నాయకుడు రామిడి వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి పూరిపక్క సరితా నగేష్, మాజీ సర్పంచులు చెరకు లింగంగౌడ్, ఐలి లక్ష్మీ నరసింహగౌడ్, మొలిగిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ఉన్నారు.

## కిశోర బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి

...జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి




**చింతపల్లి,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:** కిశోర బాలికలు ఆరోగ్యంపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి అన్నారు. శనివారం చింతపల్లి కెజీబీవి పాఠశాలలోని బాలికలకు రుతుస్రావంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బేటి బచావో, బేటి పడావోలో భాగంగా గుడ్ యూనివర్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో రేసబుల్ శానిటరీ నాప్కిన్స్ విద్యార్థులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిడబ్ల్యూఓ కృష్ణవేణి హాజరై మాట్లాడుతూ బాలికల నెలసరి సమయం, వ్యక్తిగత పరిశుభ్రతకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఆడపిల్లలు నెలసరి సమయంలో సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. అంతర్గత దుస్తుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ, పరిశుభ్రత పాటించడంద్వారా ఆరోగ్యకరంగా ఉండవచ్చన్నారు. నెలసరి సమయంలో స్నేహపూర్వకంగా ఉండాలని, ఆ సమయంలో శారీరకంగా, మానసికంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటా రన్నారు. కిశోర బాలికలు రక్తహీనతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమకాంత్ శర్మ, సిడిపివో సక్కుబాయి, ఎంపిడివో సుజాత, మెడికల్ ఆఫీసర్ శ్రీదేవి, ఎంఈవో నీరుడు అంజయ్య, కేజీబీవీ ప్రిన్సిపాల్ వాసవి, హైస్కూల్ హెడ్మాస్టర్ లక్ష్మి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అమ్తుల్ జమాల్ అస్రా, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆడపిల్లల అన్ని రంగాలలో రాణించాలి

....చెల్లం పాండురంగారావు



**చండూరు,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఆడపిల్లలు అన్ని రంగాలలలో రాణించాలని, అందుకు విద్య ప్రాముఖ్యతను అలవర్చుకోవాలని పిఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు అన్నారు. శనివారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిఆర్‌ఆర్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలతోపాటు గురుకుల, కేజిబీవి పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ మెటీరియల్ రాష్ట్ర స్థాయి విషయ నిపుణులచే విద్యార్థులకు సులభ పద్దతిలో ఉండేలా రూపొందించడం జరిగిందని, విద్యార్థులు ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యతోపాటు ఇతర రంగాలలో కూడా నైపుణ్యం పెంపొందించుకొని లక్ష్యంవైపు పయనించాలని, ఆడపిల్లలంటే తక్కువ అనేదానికి స్వస్తి పలకాలని ఆయన అన్నారు. అనంతరం పాఠశాల ఎస్‌వో మంజుల ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు, సివిల్ ఇంజనీర్ భూతరాజు ధనలక్ష్మి చేతులమీదుగా విద్యార్థినీలకు మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కవలల దినోత్సవ వేడుకలు

...చూడ ముచ్చట కవలలు

...ఒకే రూపంతో జన్మించి ప్రత్యేక గుర్తింపు

**చింతపల్లి,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:** సృష్టి ఎంతో వింతలు, అద్భుతాలకు నిలయం. వాటిలో కవల పిల్లల జన్మ ప్రత్యేకం. ఒకే రూపంలో జన్మించిన కవలలు సంబ్రమాశ్చర్యాలకు గురి చేస్తుంట4ఆరు. ఒకే రోజు నిముషాల వ్యవధిలో ఒకే రూపంతో జన్మించిన కవలలు ఆశ్చర్యాన్ని కలిగి స్తుంటారు. ముద్దులొలికే మోముతో , అబ్బురపరిచే చేష్టలతో ఆకట్టుకునే ఆట పాటలతో ఆలా అందరినీ అట్టే ్కట్టుకుంటారు. చిన్న చిన్న తేడాలతో జన్మించిన వారిలో చిన్నవారెవరో, పెద్దవారెవరో తేల్చుకోలేక ఒక్కోసారి తల్లిదండ్రులే



తికమక పడుతుంటారు. అయితే అటువంటి కవలలకు జన్మనిచ్చిన తల్లిదండ్రుల ఆనందానికి అవధులు ఉండవు. పిల్లలకు సరిసమాన ప్రేమను పంచుతూ అపు రూపంగా చూసుకుంటారు. కవలలుగా జన్మించడం చాలా థ్రిల్‌గా ఉంటుందని చాలామంది అభిప్రాయ పడుతుంటారు. కవలల గురించి తెలియ జేసే శాస్త్రాన్ని జెమాలజీ అంటారు. ఏటా ఫిబ్రవరి 22న అంతర్జాతీయ కవలల దినోత్సవంగా జరుపుకుంటాం. చింతపల్లి మండల కేంద్రంలో అంతర్జాతీయ కవలల దినోత్సవాన్ని శనివారం కవలలు ఘనంగా నిర్వహించు కున్నారు .మండల కేంద్రానికి చెందిన భోగరాజు సుదర్శన్, మనీష దంపతుల కుమార్తెలు శ్రీతిక, శ్రీతిజ కవలలుగా జన్మించి యుకెజి చదువుతున్నారు. ప్రతి యేటా వారి తల్లిదండ్రులు కవలల దినోత్సవాన్ని పిల్లలతో కేక్ కట్ చేసి ,మిఠాయిలు పంచుతూ ఆనందంగా జరుపుకోవడం విశేషం...

## వెంకటేశ్వర స్వామి ఆశిస్సులు ప్రజలపై ఉండాలి

..ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:** శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశిస్సులు ఎల్లప్పుడు దేవరకొండ నియోజక వర్గ ప్రజలపై ఉండాలని, స్వామివారి ఆశిస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే మండల పరిధి లోని గుద్దిమడుగు



గ్రామంలో నిర్వ హించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి , వేదపండితుల ఆశిస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమనరెడ్డి, మాజీ సర్పంచ్ మధునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

*కొండమల్లేపల్లి,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బొడ్డుపల్లి శ్రీశైలం కళమ్మ దంపతుల కుమారులు వినయ్‌కుమార్, వివేకానందల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవం



శనివారం మండల కేంద్రంలోని విజయలోక్మ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ శుభకార్యానికి ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమనరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఉప సర్పంచ్ మంగ్య నాయక్, కిన్నెర హరికృష్ణ, మాజీ సర్పంచ్ ఆదిరాల రాము, మిద్దె శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 22** నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ పుట్టినరోజు సందర్భంగా నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఎస్.కె సమ్మద్ ఆధ్వర్యంలో స్థానిక ఆదరణ వృద్ధాశమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఐత రాజు వెంకన్న, బోడ శంకర్, సంపత్, కరీం ఖాన్, ఎస్.కె రఫీ, ఎండి. లతీఫ్, ఎండి. గౌస్ జిల్లా చిన్న తదితరులు పాల్గొన్నారు.

# లింగమంతుల స్వామి గంగాదేవి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

*నకిరేకల్. ప్రభాతవార్త .ఫిబ్రవరి 22*

నకిరేకల్ మండలం మంగళపల్లి గ్రామంలో యాదవసంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గుడిలో పెద్దగొల్ల కుర్ర యల్లయ్య ,గుడి అధ్యక్షుడు గొడ్డేటి సైదులు కుల సభ్యులు మరియు గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశంఅనంతరం యాదవ సంఘం సభ్యులందరు కలిసి ఎమ్మెల్యే తో సహా అతిథులందరిని శాలు వాలతో సన్మానించారు.ఈసందర్బంగా యాదవసంఘం సభ్యుల కోరిక మేరకు ఎమ్మెల్యే గుడికి ప్రహారిగోడ మరియు దిది వేయిస్తానని హామి ఇచ్చారు.(ఈకార్యక్రమంలో) డీ. సీ.ఎం .ఎస్ మాజీ చైర్మన్ వ ట్టే జానయ్య జానయ్య బచ్చు పల్లి గంగాధర్ రావు ఫ్యా డైరెక్టర్ బచ్చుపల్లి బుజంగరావు ,మార్కెట్ డైరెక్టర్ బొల్లెద్దు లక్ష్మయ్య ,మాజీ్ప బచ్చుపల్లి పద్మారవిందర్ రావు ,మాజీ ఉప సర్పంచ్ చింతల శ్రీను యాదవ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టి బాధ్యులు పూల శ్రీకాంత్ ,మాజీ వార్డు సభ్యులు పోలగోని రాములు



,పెరుమాళ్ళ నాగయ్య ,కట్టా దన్ రాజ్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చుపల్లి మునేందర్ రావు ,గుండాల సోమయ్య ,కందికంటి లింగయ్య ,కందికంటి రమేష్ ,రాచమళ్ళ సైదులు ,కొప్పుల వెంకన్న ,కందికంటి పాపయ్య ,కల్లేం ఈదయ్య ,కంచర్ల ఈశ్వరాచారి




# పెండ్లి కుమారుని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ రజిత. శ్రీనివాస్ గౌడ్

*నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి 22*



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ బూతుకూరి మధుసూదన్ రెడ్డి కుమారుని యొక్క పెళ్లి కుమారుడుని చేయు కార్యక్రమంలో పాల్గొని నూతన పెళ్లి కుమారున్ని ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్ ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాసారపు లక్ష్మివెంకన్న, పోతుల సునిత రవీంధర్, మట్టపల్లి కవితవీరేంధర్ , రామలింగేశ్వర స్వామి దేవాలయం కమిటీ చైర్మన్ ఉప్పల రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

# స్టేట్ ర్యాంకులు సాధించిన న్యూ విజన్ విద్యార్థులు

*నకిరేకల్ ప్రభాతవార్త ఫిబ్రవరి 22*



ఎస్ ఆర్ ఎఫ్ శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు నిర్వహించిన రాష్ట్రస్థాయి మాథ్స్ , సైన్స్ ఒలంపియాడ్ లో నకిరేకల్ మా న్యూ విజన్ స్కూల్ విద్యార్థులు , జి వేది తా రెడ్డి(6 తరగతి) రాష్ట్రస్థాయి రెండో ర్యాంకు. పి రాజ్ కుమార్ (8వ తరగతి) రాష్ట్ర స్థాయి నాలుగో ర్యాంక్ మరియు ఎం . వర్షిక (ఏడవ తరగతి) జిల్లాస్థాయి రెండవ ర్యాంక్. సి .హెచ్ చంద్ర (శ్రీ నందన్(7. వ తరగతి) జిల్లా మూడవ ర్యాంక్ మరియు ఎం . శుశృత(6 వ తరగతి) జిల్లాస్థాయి మూడవ ర్యాంక్ సాధించినారని పాఠశాల ప్రిన్సిపాల్ బి. అశోక్ కుమార్ పత్రికా సమావేశంలో వివరించారు అదే విధంగా టీ భాగ్యలక్ష్మి ఐదవ తరగతి . ఎస్. శ్రేయస్ రాజ్. 8వ తరగతి . జి. దీక్షిత ఏడవ తరగతి .ఎన్. సాయి శ్రీ జె 3 వ తరగతి ఎమ్ అశ్విత. .6 వ .తరగతి ఎం . సూర్య తేజ. 8 . వ తరగతి. జి. దీక్షిత.7. వ తరగతి . సిహెచ్ రుద్రవేణి 9 వ .తరగతి . జి ప్రవళిక 9 వ తరగతి మరియు ఏ జస్వంత్ 9వ తరగతి తరగతుల వారు జిల్లా స్థాయి కాన్సోలేషన్ అవార్డులకు ఎంపికయ్యారు రాష్ట్రస్థాయి మరియు జిల్లాస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు అకాడమిక్ లోనే కాకుండా నాన్ అకాడమీ కూడా తమ పాఠశాల విద్యార్థులు అద్భుత విజయాలు సాధిస్తూ తమ పాఠశాలకు మరియు తల్లిదండ్రులకు గర్వకారణంగా నిలిచారని యాజమాన్యం తెలియజేశారు

# ఎం ఎల్ సి ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న బిజెపి నాయకులు

*చిట్యాల, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త*



నల్గొండ. ఖమ్మం, వరంగల్ టీచర్ ఎం ఎల్ సి ఎన్నికల ప్రచారాన్ని బిజెపి నాయకులు చిట్యాల లో నిర్వహించారు. ముఖ్య అతిధి గా ఎన్నికల నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జి, సరూరునగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, నకిరేకంటి మొగులయ్యలు పార్టీ అభ్యర్థి పులి సర్వతమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్లను కోరారు. ఈ కార్యక్రమం లో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, బూత్ కన్వినర్ చికిలంమెట్ల అశోక్, కోఆర్డినేటర్ మాస శ్రీనివాస్, కూరెళ్ల శ్రీను, నాయకులు పల్లె వెంకన్న, బానుక ఉదయ్, ఖమ్మం పాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి అత్యంత కీలకం

## మండల విద్యాధికారి పానుగోత్ సైదానాయక్

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** విద్యార్థి జీవితంలో పదవ తరగతి అత్యంత కీలకమని, విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకుని పట్టుదలతో రాణించాలని చిట్యాల మండల విద్యాధికారి, హెచ్ఎం పానుగోత్ సైదానాయక్ సూచించారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సమకూర్చిన స్టడీ మెటీరియల్స్ ను ఆయన చేతుల మీదుగా ఉచితంగా అందించారు. ఈసందర్భంగా మండల విద్యాధికారి సైదానాయక్ మాట్లాడుతూ విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని, విద్యలేనివారికి సమాజంలో గుర్తింపు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు, దాతలు అందించే ఉచిత స్టడీ మెటీరియల్స్ ను సద్వినియోగం చేసుకొని, కష్టపడి చదివి వార్షిక పరీక్షల్లో 10జీపీఏ సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో టీవీలు, చరవాణులకు దూరంగా ఉండాలని ఎలాంటి అనుమానాలున్నా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. వందశాతం ఫలితాల సాధనే లక్ష్యంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులను కోరారు. కస్తూరి శ్రీచరణ్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినంద నీయమన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు భూపాల్ రెడ్డి, బాలకృష్ణ, బాలయ్య, నయీముద్దీన్, అష్రఫ్ అలీ, మాధవి, సాయిబాబా, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 22** కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జేరిపోతుల భరత్ జన్మదినం సందర్భంగా ఆర్యవైశ్యులందరి సమక్షంలో దోసపాటి కోటేశ్వర్ (మండల ఆర్యవైశ్య సంఘం సెక్రెటరి) ఇంటిదగ్గర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దోసపాటి ప్రసాద్ కోటేష్ విష్ణుమూర్తి వేణు రఘు బూరుగు జనార్దన్ చల్ల సతీష్ బా శెట్టి శ్రీనివాసులు పబ్బతి ప్రసాద్ గట్టు వికాస్ గంప నాగభూషణం దోసపాటి భాస్కర్ కర్నాటి శ్రీనివాస్ బండారు రమేష్ నయీముద్దీన్ దాచేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ అభ్యర్థి సరోత్తంరెడ్డిని గెలిపించండి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*



వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ శాసనమండలి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సరోత్తంరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హైదరాబాద్ కార్పొరేటర్, నకిరేకల్ నియోజకవర్గ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ ఆకుల శ్రీవాణి కోరారు. చిట్యాల మండలంలోని వనిపాకల, నేరడ, ఉరుమడ్ల, పెద్దకాపర్తి గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై సుదీర్ఘ కాలంగా ఆయన పోరాటం చేస్తున్నారని తెలిపారు. సరోత్తం రెడ్డి గెలిస్తే ఉపాధ్యాయుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు వీలుగా ఉంటుందని వివరించారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పీకే వెంకన్న, మాజీ అధ్యక్షుడు పొట్టపల్లి నర్సింహా గౌడ్, నాయకులు వరికుప్పల నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ వెంచర్ల పై పోరాటం ఆగదు

**నార్కెట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 22** సమాచారహక్కు ప్రజావేగుల న్యాయ సేవసమితి సమవేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ షబ్బీర్ హుస్సేన్ అధ్యక్షతన నార్కెట్పల్లి గ్రామా పంచాయతి ఆవరణలో నిర్వ హించారు. మునుగోడు ,వరంగల్ నూతన సభ్యుల సభ్యత్వ నమోదు కార్యక్రమం లో పాల్గొని సమితి సభ్యులకు సభ్యత్వ నమోదు పత్రాలు అందజేశారు. అక్రమ వెంచార్లపై పోరాటం ఆగదని. ప్రతీ ప్రతి సభ్యుడు ప్రభుత్వ కార్యా లయాలలో సమస్యల పరిష్కారం కోసం మండల అధ్యక్షల సహకారంతో ముందుకు వెళ్లగలరని సూచించి దశ దిశ నిర్దేశిం చారు. ఈ కార్యక్రమంలో, కోశాధికారి అద్దంకి శ్రీశైలచారి ,వరంగల్ జిల్లా అధ్యక్షులు మారోజు సత్యం ,మునుగోడు మండల అధ్యక్షుడు శ్రీ మహేష్ ఉపాధ్యక్షుడు పాపయ్య , నార్కట్పల్లి సెక్రెటరీ ఉప్పరి యాదయ్య,జిల్లా మెంబెర్ ఖలిముల్ జామ , కార్యవర్గసభ్యుడు యుగేందుర్ ,జి.మల్లేష్,పి.అరవింద్ తదితరులు పాల్గొన్నారు.సమాచారహక్కు ప్రజావేగుల న్యాయసేవ సమితి తెలంగాణ సభ్యత్వ నమోదు కొరకు 9966448251 సంప్రదించాలని తెలియచేసారు.



# 2 నెలలు గడుస్తున్న జమ కాని నాలుగో విడత రుణమాఫీ నిధులు

**టీజీబీ చుట్టూ తిరుగుతూ ఆందోళన చెందుతున్న జాబితాలో పేర్లు ఉన్న రైతులు**
**జమ కాకపోవడానికి కారణాలు వివరించని వ్యవసాయ అధికారులు,**
**బ్యాంక్ అధికారులు ప్రభుత్వం స్పందించి నిధులు జమ చేయాలని కోరుతున్న రైతులు**

*దేవరకొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం చేసిన నాలుగో విడత రుణమాఫీ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో ఖాతాలు కలిగిన రైతులకు నిధులు జమ కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ చేసి 2 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు తమ ఖాతాలో జమ కాకపోవడంతో ప్రతిరోజు దేవరకొండ నియోజకవర్గంలో వివిధ మండలాలలో ఉన్న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రైతులకు వచ్చింది. ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అయినప్పటినుండి రుణమాఫీ నిధులు ఇప్పటివరకు జమ కాలేదు. అట్టి నిధులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు మినహా మిగతా అన్ని బ్యాంకులలో రుణమాఫీ నిధులు జమ అయినవి. తెలంగాణ ప్రభుత్వం రూ. 2 లక్షల లోపు ఉన్న రైతులకు మూడు విడుతల వరకు రుణమాఫీ చేసింది. కానీ నాలుగో విడత రుణమాఫీ చేసేసరికి బ్యాంకుకు సంబంధించి ఐఎఫ్ఎస్ కోడ్ మారడంతో రైతులకు రుణమాఫీ నిధులు జమ కావడం లేదని , ప్రభుత్వమే తమ నిధులను జమ చేసే విధంగా చర్యలు చేపట్టాల్సి ఉందని బ్యాంక్ అధికారులు చెపుతున్నారు. ఆ నిధులు తిరిగి ప్రభుత్వానికి వెళ్లాయన్న ప్రచారం కూడా వినిపించడంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. ఈ రుణమాఫీ నిధులు రైతుల ఖాతాలలో జమ అవుతాయా కావా అనే కారణాలు రైతులకు వ్యవసాయ అధికారులు, బ్యాంకు అధికారులు వివరించకపోవడంతో తమకు రుణమాఫీ అవుతుందా లేదా అని ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్య రాష్ట్రవ్యాప్తంగా ఉండడంతో రాష్ట్రస్థాయిలోనే తెలంగాణ గ్రామీణ బ్యాంకు రైతుల ఖాతాల ఐఎఫ్ఎస్




కోడ్ మార్చి నిధులు విడుదల చేసి తమ ఖాతాలలో జమ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టవలసిన అవసరం ఉంది. నాలుగో విడత జాబితాలో పేరు వచ్చిన రైతులు ఎన్నిసార్లు బ్యాంకుకు వెళ్లి అడిగినా ఖాతాకు డబ్బు జమ కాలేదని చెబుతున్నారే తప్ప ఎందుకు జమ కాలేదన్నది చెప్పడం లేదు. ప్రభుత్వం వెంటనే తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఖాతాదారులకు కూడా రుణమాఫీ నిధులు వెంటనే జమ చేయాలని పలువురు రైతులు కోరుతున్నారు. రుణమాఫీ జాబితాలు అన్ని బ్యాంకులవి కలిసి ఉన్నందున ఖచ్చితమైన సంఖ్యను అధికారులు చెప్పలేకపోతున్నారు.

## విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షసెట్విన్ కోఆర్డినేటర్ ఎం. సరిత

*నల్గొండ .ప్రభాతవార్త .ఫిబ్రవరి 22*

నల్లగొండ పట్టణంలోని సెట్విన్ సాంకేతిక శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్వయం ఉపాధి కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు సెట్విన్ కో ఆర్డినేటర్ ఎం.సరిత తెలిపారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న ఎడ్యుకేషన్ కోర్సులు, కంప్యూటర్ బేసిక్స్, పీజీ డిప్లమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్ , డిటిపి, అదేవిధంగా విద్యార్థినీలకు, యువతులకు కంప్యూటర్, బ్యూటీషియన్, డిప్లమా ఇన్ ఫ్యాషన్ డిజైనింగ్, టెక్ టైల్స్ డిజైనింగ్, కుట్టు మిషన్ తదితర కోర్సులలోలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు.50 శాతం ఫీజు రాయితీతో విద్యార్థులకు ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఈనెల 24 నుంచి నల్గొండ పట్టణంలోని దేవరకొండ రోడ్ లో గల ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల



పక్కనగల సెట్విన్ కేంద్రంలో ఆసక్తి ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సుమారు 26 రకాల కోర్సులు అందు బాటులో ఉన్నప్పటికీ విద్యార్థినీ, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా స్వయం ఉపాధి కోర్సులలో ఈ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కోర్సులు పూర్తి చేసిన తర్వాత విద్యార్థినీ,విద్యార్థులు స్వయంగా ఉపాధి పొందవచ్చని, అదేవిధంగా జాబ్ మేళా కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థిని,విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం 9705041789 సెల్ నెంబర్ ను సంప్రదించాలని సూచించారు.

## డిండి పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్

మీట్ యువర్ ఎస్పి కార్యక్రమంలో
పలు ఫిర్యాదులను పరిశీలించిన ఎస్.పి.
మండల స్థాయిలోనే తక్షణ పరిష్కార దిశగా చర్యలు

**డిండి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** నల్లగొండ జిల్లాలోని దేవరకొండ సబ్



డివిజన్ పరిధిలోని డిండి పోలీస్ స్టేషన్ ను శనివారం జిల్లా సూప రింటెండెంట్ ఆఫ్ పోలీస్ శరత్ చంద్రపవార్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్థితిగతులు గురించి యస్ఐని అడిగి తెలుసుకుని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా యస్.పి. శరత్ చంద్రపవార్ మాట్లాడుతూ పోలీసులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందిస్తూ, భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాద పూర్వకంగా వ్యవహార్నిచి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్ కి వస్తే తగు న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పని చేయాలని, అప్పుడే ప్రజలలో పోలీస్ శాఖ పైన నమ్మకం కలుగుతుందని ఎస్పీ వెల్లడించారు. అనంతరం పోలీసు స్టేషన్లో నిర్వహించిన మీట్ యువర్ ఎస్పి కార్యక్రమానికి మండల పోలీసు స్టేషన్





పరిధిలోని విశేష స్పందన వచ్చింది. మండల పరిధిలోని దాదాపు 26 మంది పిర్యాదు దారులు రాగా, ఎక్కువగా భూ సమస్యలు, కుటుంబ వివాదాల పైన, జాబ్ ఇప్పిస్తామని మోసం చేశారని, సైబర్ క్రైమ్ మోసాలు వివిధ సమస్యలపై యస్. పిని కలవడం జరిగింది. జిల్లా ఎస్పి ఫిర్యాదు దారులతో వారి సమస్యల పట్ల ముఖాముఖి మాట్లాడి, పరిశీలించి సత్వర పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. మారుమూల గ్రామాల్లోని ప్రజలు జిల్లా కేంద్రానికి రాలేక ఇబ్బందులు పడుతున్నారని, దీని కొరకు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించుటయే ధ్యేయంగా ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇక నుంచి జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో మీట్ యువర్ ఎస్పి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తక్షణ పరిష్కారం కొరకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట ఏఎస్పి మోనిక, డిండి సి.ఐ సురేష్, యస్.ఐ రాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.




## పదవ తరగతి అంతర్గత మార్కుల పరిశీలన

*కట్టంగూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త*



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కట్టంగూర్ లో శనివారం అంతర్గత మార్కుల పరిశీలన బృందంచే పదో తరగతి విద్యార్థులకు అంతర్గత మార్కులు పరిశీలన నిర్వహించారు. పదవ తరగతిలో 20 మార్కులకు అంతర్గత మార్కులు ఉన్నాయి. విద్యార్థులు సాధించిన మార్కులను పరిశీల బృందం పరిశీలించిన ధర్మాల వాటిని ఆన్లైన్ ద్వారా పరీక్షల బోర్డ్ కు పంపిస్తారు. ప్రధానోపాధ్యాయులు ఎం.సైదులు, విషయ నిపుణులు ఎన్.రమేష్, బి. వెంకటేశంల ఆధ్వర్యంలోని బృందం అన్ని సబ్జెక్టుల మార్కు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య, ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు పాల్గొన్నారు. కాగా ఈ ఏడాది మాత్రమే ఈ అంతర్గత మార్కులు ఉంటాయి వచ్చే సంవత్సరం నుండి 100 మార్కులకు పరీక్ష ఉంటుంది.

## ఎస్ఎల్ బీసీ ఘటనపై రవీంద్ర కుమార్ దిగ్భ్రాంతి

*దేవరకొండ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:*





నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలోఎస్ఎల్ బీసీ టన్నెల్ వద్ద జరిగిన ప్రమాదంపై బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నట్లు శనివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టన్నెల్ వద్ద ఎడమవైపు సోరంగం 14 కిలోమీటర్ల వద్ద పనులు జరుగుతుండగా పైకప్పు కూలి పలువురికి గాయాలు అవ్వడం బాధాకరమన్నారు. సహాయ చర్యలు చేపట్టి ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## బధిరుల కేంద్రంకు ఆర్థిక సహాయం


**కొండమల్లేపల్లి,22ఫిబ్రవరి,ప్రభాతవార్త:** హైద్రాబాద్‌లోని బధిరుల శిక్షణ కేంద్రంకు మండల విద్యాధికారి ఆర్.నాగేశ్వర్‌రావు రూ.20వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సేవాభావం పెంచుకోవాలని అన్నారు.ఈ కార్య క్రమంలో ఉపాద్యాయులు మల్లేల జనార్ధన్‌రెడ్డి, కట్టెబోయిన శ్రీనివాసులు, కుమార్,సైదానాయక్,జానునాయక్,బాలాజీ నాగార్జున, శ్రీనునాయక్, శ్రీధర్,సరస్వతి,నీరజ,విమల,తదితరులు పాల్గొన్నారు.



# పరమ శివుడికి పాలతో అభిషేకం చేయడం వల్ల సర్వ శుభాలు కలుగుతాయి

**మేళ్లచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

పరమ శివుడికి పాలతో అభిషేకములు చేయడం వల్ల సకల శుభాలు కలుగుతాయని పలువురు వేద పండితులు, ఆధ్యాత్మిక గురువులు, ముఖ్యమైన పీఠాధిపతులు తెలియజేశారు. పరమ శివునికి అన్నంతో అభిషేకం చేయడం వలన ఆయుష్షు, పలు శుభాలు కలుగుతాయని, తేనెతో అభిషేకం చేయడం వలన దోషాలు తొలుగుతాయని, పెరుగుతో అభిషేకం చేయడం వలన కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని, ఆరోగ్యం లభిస్తుందని, నెయ్యితో అభిషేకం చేయడం వలన సకల ఐశ్వరా ్యలు పొం దుతారని, పంచదారతో అభిషేకం చేయడం వలన దుఃఖాలు తొలుగుతాయని, చెరుకు రసంతో అభిషేకం చేయడం వలన సంపదలు పెరుగుతాయని, విభూది కలి పిన నీటితో అభిషేకం చేయడం వలన పుణ్యఫలాలు లభిస్తాయని, వివిధ రకాల పుష్పాలు నీటిలో వేసి అట్టి నీటితో అభిషేకం చేయడం వలన భూలాభం కలుగు తుందని, బిళ్వ దళములు నీటిలో వేసి అట్టి నీటితో అభిషేకం చేయడం వలన భోగ భాగ్యాలు లభిస్తాయని, నీటిలో కస్తూరి కలిపి అట్టి నీటితో అభిషేకం చేయడంవలన ఎన్నికల్లో గెలుపొందుతారని, నీటిలో నవరత్నాలు వేసి అట్టి నీటితో అభిషేకం చేయడం వలన సంతానం కలుగుతుందని, నీటిలో పసుపు వేసి అట్టి నీటితోఅభిషేకం చేయడం సౌభాగ్యం కలుగుతుందని, మామిడి పండ్లరసంతో అభిషేకం చేయడం వలన చర్మవ్యాధులు తొలుగుతాయని, స్వచ్ఛమైన నీటితో అభిషేకం చేడం వలన మనశ్శాంతి లభిస్తుందని ముఖ్యమైన వేదపండితులు తెలియజేశారు. ప్రజలంతా ఇట్టి అభిషేకములను సది ్వనియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని పండితులు కోరారు.



# వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం

**హుజూర్‌నగర్ రూరల్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త:**



మండలంలోని వేపలసింగారం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. 25వ వార్షికోత్స వం సంధర్భంగా మూడు రోజులుపాటు త్రయాహ్నిక బ్రహ్మోత్స వములు నిర్వహిస్తున్నారు. అందులో బాగంగా శనివారం దేవాలయంలో వేకువ జామున నిత్యపూజల అనంతరం హోమం జరిపించారు . అర్చకుల వేదమంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీ విష్వకే ్స నారా ధన, పుణ్యాహావచనం, కంకణధారణ, మాంగళ్యపూజ, మంగళ సూత్రధారణ మొదలయిన ఘట్టాలతో శాస్త్రోక్తంగా శ్రీ స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని వేదమంత్రాలతో గ్రామ పురోహితులు భాను ప్రకాష్ శర్మ నిర్వహించారు. శ్రీవారు అమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా తిలకించిన భక్తులు భక్తి పరవశంతో పులకించారు. అనంతరం మహాపూర్ణాహుతి, భక్తులకు తీర్ధ ప్రసాద వితరణ గావించారు. రాత్రి శ్రీవారిఅమ్మవార్ల గరుడ వ తో కల్యాణ ఉత్స వం దిగ్విజయంగా ముగిసింది. ఈ సంధర్భంగా హుజూర్‌నగర్ అన్నమయ్య భజనమండలి వారిచే భజన కార్యక్రమం, పలు సాంస్క ృతిక కార్యక్రమాలు నిర్వాకులు ఏర్పాటు చేశారు . కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కదిర వెంకటరెడ్డి, ముడెం గోపిరెడ్డి, ఉస్తెల బిక్షమారెడ్డి , రెక్కల యలమందరెడ్డి, సారెడ్డి వెంకటరెడ్డి , అన్నెం వెంకటరెడ్డి , బల్పునూరి లింగారెడ్డి, భక్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలినూరు శాతం ఫలితాలు సాధించాలి

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**

మార్చిలో జరుగు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశము నందు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ తో కలిసి జిల్లాలోని హై స్కూల్ హెడ్ మాస్టర్లు, మండల విద్యాధికారులు, చీఫ్ సూపర్డెంట్స్, విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పి.రాంబాబు మాట్లాడారు. మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను జిల్లాలో నిర్వహించుటకు అధికారులు అందరూ సన్నద్ధంగా ఉండాలని, ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా పకడ్బందీగా నిర్వహించుటకు కృషి చేయాలని అన్నారు. ప్రతి రోజు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అందుకుగాను పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలని ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, వెంటిలేషన్, లైటింగ్, బల్లలు ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. నియమించబడిన లేఖకుడు యొక్క అర్హత శ్రీ ప్రమాణాన్ని మించకూడదు చీఫ్ సూపరింటెండెంట్‌తో సహా పరీక్షా కేంద్రాలకు సెల్ ఫోన్‌లను తీసుకురావడానికి ఎవరినీ అనుమతించలేదు. వైద్య సిబ్బంది, పోలీసులు, ఇన్విజిలేటర్లు కార్యాలయ



సిబ్బంది మొబైల్ ఫోన్‌లను పరీక్షా కేంద్రానికి తీసుకు రాకుండా చూడటం చీఫ్ సూపరింటెండెంట్ ఏకైక బాధ్యత అన్నారు. గుర్తింపు కార్డులు అన్ని చీఫ్ సూపర్ ఇండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు ఇన్విజిలేటర్లు, వాటర్‌మెన్‌కు సరఫరా చేయబడతాయి అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి శీనయ్య, హై స్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు, చీఫ్ సూపరింటెండ్స్, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

**ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)**




పుట్టబోయేది ఆడబిడ్డ, మొగ బిడ్డ అని పరీక్షలు చేసి తెలుసుకొనినా, ఆడపిల్ల అని తెలుసుకుని అబార్షన్ చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ హెచ్చరించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పిసిపియన్డిటి జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో గర్భధారణ పూర్వ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ ప్రక్రియ నిషేధ చట్టంపై సమీక్షించినారు. ఈ చట్టంపై అందరూ అధికారులు విస్తృతంగా జిల్లాల్లో అవగాహన కల్పించాలన్నారు. వైద్యశాఖ అధికారులు జిల్లాలో నిర్వహిస్తున్న అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లను విరి విరిగా తనిఖీ చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో పాఠశాలలో కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ,వైద్య కళాశాలలో మరియు కేజీబీవీ పాఠశాలలలో ఈ చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రజలు ఎక్కడైతే సమూహంగా ఉన్నచోట చట్టం యొక్క ప్రాముఖ్యత ప్రాధాన్యత పై ప్రచార సామాగ్రి కళాజాతతో ప్రచారం చేయాలన్నారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన అబార్షన్లు చేసిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటాచలం జిల్లాలలో ఈ చట్టంపై నిర్వహిస్తున్న కార్యక్రమాలపై తీసుకున్న చర్యలపై వివరించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, డి.ఎస్.పి రవి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిత రాణి, డాక్టర్ నాజియా, డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీశైలం, డాక్టర్ నాగరాజు, పాల్గొన్నారు.

# నేడు గురుకుల ప్రవేశ పరీక్ష ప్రిన్సిపల్ స్వరూప

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

గిరిజన గురుకుల పాఠశాలలో ఐదవ తరగతి, బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీ కొరకు ఈనెల 23న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లుగిరిజన గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సి పల్ స్వరూప తెలిపారు. శనివారం అమె ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ2025-26 విద్యా సంవత్స రంలో మండల పరిధిలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలు, కళాశాలలో ప్రవేశం పొందుకోరే వారు అయా పరీక్షా కేంద్రాలకు ఉదయం 10గంటల వరకు హాజరుకావాలన్నారు.

# ఉపాధ్యాయు, అధ్యాపక గొంతుకగా మరోసారి అవకాశం ఇవ్వండి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

ఉపాధ్యాయుల, లెక్చరర్ల గొంతుకగా పోరాటం చేసే అవకాశం మరోసారి ఇవ్వాలని ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సి రెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిఓటును అభ్యర్థించారు. అనంతరం స్థానిక యూటిఎఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు. ఈనెల 27న జరగనున్న పోలింగ్‌లో సీరియర్ నెంబర్-4లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. 30శాతం ఫిట్‌మెంట్, పిఅర్సి, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సి ంగ్ ఎంప్లాయిస్‌కు 30శాతం వేతన పెంపుకు కృషి చేసినట్లు తెలిపారు. ప్రమోషన్స్ కు టెట్ సమస్యప్రధాన అడ్డంకిగా ఉన్న స్థితిలో ఢిల్లీకి వెళ్లి ఎన్సి టిఈ చైర్మన్, సెక్రటరీతో మాట్లాడి పరిష్కరించినట్లు తెలిపారు. సిఎంతో మాట్లాడి బదిలీలు, పధోన్నతులప్రక్రియ వేగంగా పూర్తి చేశామన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉపాధ్యాయుల బదిలీలు, పధోన్నతులు చేయించినట్లు చెప్పారు. వివిధ అర్గనైజేషన్స్‌లో విధులు నిర్వర్తిస్తున్న ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులతో పాటు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యూటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస్‌చారి, సీనియర్ నాయకులు కరుణాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు మోర్తల శ్రీనివాస్‌రెడ్డి, చిన్న వెంకన్న, గుండా వేదశ్రీ, దాసరి ప్రభాకర్, బైరం బాలరాజు, మాలోతు నగేష్‌నాయక్, మిర్యాలగూడ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు కోడిరెక్క జయరాజ్, సాజిద్‌అలీ, మండల ప్రధానకార్యదర్శి పులి సత్యనారాయణ, సీనియర్‌నాయకులు వెంకట్‌రెడ్డి, భూక్యా శ్రీనివాస్‌రావు, శ్యామ్‌కుమార్, లింగంపల్లి అంజయ్య, కట్ల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి అధ్వర్యంలో జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

<u>మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త</u>

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై అనుచిత వ్యాఖ్యలుచేసిన బిఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి దిష్టిబొమ్మను మిర్యాలగూడ పట్టణంలో శనివారం టిడిపి నాయకులు దగ్ధం చేసినిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ ఏపికి చంద్రబాబునాయుడునాగార్జునసాగర్, శ్రీశైలం నుండి జలాలు ఎక్కువ తీసుకొని పోతున్నాడని జగదీష్‌రెడ్డి అరోపించడంలో వాస్తవం లేదన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజల్లో ఉనికి కోల్పోయినప్పుడు నీళ్ల పేరుతో టిడిపిపై బురద చల్లడం సరైంది కాదన్నారు. జగన్‌ప్రభుత్వం ఉన్నప్పుడు లేని అరోపణలు టిడిపిపై చేయడం వారి ద్వంద వైఖరి కుట్ర రాజకీయాలు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చిలకల వెంకన్నయాదవ్, నాయకులు నసీరోద్దీన్‌బాబా, మచ్చా సైదులు,



గోపాలకృష్ణ, ఏచూరి అనంతరం రాములు, నాగేందర్, శంకర్‌రావు, గర్దాస్, ప్రభాకర్, కాంతాచారి, రూపావత్‌రమేష్‌నాయక్, నవీన్, సైదులు, ఏళ్ల రామారావు, ఇండ్ల గణేష్, వెంకట్‌రెడ్డి, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## 'పది' విద్యార్థుల సామర్థ్యాలను నిర్థారణకే అంతర్గత మార్కుల పరిశీలన

<u>మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త</u>

పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షల సన్నద్ధతలో భాగంగా విద్యార్థుల సామర్థ్యాల నిర్థారణే లక్ష్యంగా అంతర్గతమార్కుల పరిశీలన ఉంటుందని అంతర్గత మూల్యాంకన పరిశీలన బృంద నాయకులు దీరావత్ ధర్మానాయక్ అన్నారు. శనివారం అడవిదేవులపల్లి మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం, దామరచర్లమండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దిలావర్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిఏవి పాఠశాలల్లో పదవి తరగతి విద్యార్థుల అంతర్గత మూల్యాంకన పరిశీలనలో భాగంగా వారికి అంతర్గత పరీక్షలు విద్యార్థులకు వేసిన మార్కులు, రాత పుస్తకాలతో పాటు, పరీక్షలురాసిన విధానం ఫెయిర్



నోట్ పుస్తకాలు తదితరములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వరలక్ష్మి, రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, తావుర్యా, స్వామి, కస్తూర్బాగాంధీ బాలికల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

<u>త్రిపురారం.ప్రభాతవార్త</u>

విద్యార్థి దశలోనే విద్యార్థులు నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ భాస్కర సంస్థ దాత గుడిపాటి నవీన్, క్రాంతి లు అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు, స్కేల్స్ తదితర సామాగ్రిని చార్టెడ్ ప్రెసిడెంట్ మురారి సమక్షంలో పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా పదవ తరగతి పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు. పదవ తరగతి ఫలితాల్లో మంచి జిపిఏ సాధించిన వారికి లైన్స్ క్లబ్ కాకుండా నగదు



భారతదేశం అందజేయ నున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చార్టెడ్ మెంబర్ భాగ్యలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు చల్లా రవి కుమార్ యాదవ్, ఉపాధ్యాయులు వీరారెడ్డి, పులిజాల విష్ణు కుమార్, మెం డే వెంకట్, పద్మ, శీ నయ్య, లక్ష్మీ, నర్స య్య, వెంకన్న, దానవత్ సైదా నాయక్, జానకమ్మ, పద్మావతి, శ్రీనివాస్, గీతా రమణి తదితరులున్నారు.

## ఖబర్దార్.. బిఆర్ఎస్ నాయకులారా నోరు అదుపులో పెట్టుకొండి.

<u>.మాడుగులపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త</u>

.మండల పరిధిలోని ఇసుక బావి గూడెం లో, తెలంగాణ తెలుగుదేశం పార్టీ ఆదాహక్ కమిటీ సభ్యులు జడ రాములు యాదవ్ మాట్లాడుతూ. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు, మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, టీడీపీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని లేని పక్షం లో, తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, గతంలో జగన్ మోహన్ రెడ్డి తో తమ స్వార్థ ప్రయోజనాల కోసం అంటాకాగిన మీరా మాట్లాడేది అంటూ.. ( బిఆర్ ఎస్) నాయకులు ఇకనైనా తీరు మార్చుకొక పోతే, టీఆర్ ఎస్ నుంచి బిఆర్ఎస్ గా మారిన మీ పార్టీ మట్టి కొట్టుకు పోవడంఖాయమని హెచ్చరించారు, ఈ కార్యక్రమం లో, తెలంగాణ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు షేక్ రసూల్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కట్టా అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు



## శతాధిక వృద్దురాలు అక్కమ్మ కుటుంబానికి పార్టీ అండ

<u>.మాడుగులపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.</u>



ఇందుగుల గ్రామంలో శనివారం నాడు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కళ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, ఇందుగుల గ్రామానికి చెందిన శాంతదిక వృద్ధురాలు నాగవెల్లి అక్కమ్మ మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయంగా బస్తా బియ్యన్ని అందచేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనురాధ శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షులు బాల్నే ఇంద్రారెడ్డి, కార్యకర్తలు కల్లు జగన్ రెడ్డి, గుడిపాటి శ్రీనివాస్, కోడదల నగేష్, దయాకర్, సతీష్తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### -విద్యుత్ టౌన్-2 ఏఇ రవీందర్‌రెడ్డి

<u>మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త</u>

మిర్యాలగూడ పట్టణంలో ఎఫ్‌సిఐ 33/11కెవి సబ్ స్టేషన్ నుండి 11కెవి హనుమాన్‌పేట పరిధిలో ఈనెల 23న ఉదయం 8గంటలనుండి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మిర్యాలగూడ విద్యుత్ టౌన్-2 ఏఈ ఎన్. రవీందర్‌రెడ్డి తెలిపారు. శనివారం అయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ నిర్ధేశిత ప్రాంతంలో రోడ్డు వైండింగ్ వర్క్‌లు జరుగుతున్న కారణంగారెడ్డికాలనీ రామాలయం బజార్లో ఉన్న 10 ఎన్‌ఓఎస్ విద్యుత్ నియంత్రణకు సరఫరా నిలిపివేర్పడుతుందని, అదే విధంగా మధ్యాహ్నం12గటల నుండి 3 గంటల వరకు 33/11 కెవి ఎఫ్‌సిఐ ఇండస్ట్రీయల్ నుండి ఎన్‌అర్‌ఐ మిల్లు సైడ్ వరకు ఉన్న మిల్లులన్నింటికి విద్యుత్‌సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. అయా ప్రాంతాల వినియోగదారులు విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించి మెరుగైన ,నాణ్యమైనసేవలు పొందాలన్నారు.

## యువత క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలి

### -కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్‌రెడ్డి

<u>మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 ప్రభాతవార</u>



క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎన్‌బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నూకల వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. గత మూడు రోజులుగా ఎన్‌విఆర్ ఫౌండేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14,17 జిల్లా స్థాయి కబడ్డీపోటీల్లో గెలుపొందిన ప్రథమ- శాస్త్ర పాఠశాల, ద్వితీయ చైతన్య పాఠశాలల జట్లు వేణుగోపాల్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయికి ఎదగాలన్నారు. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు, శారీరక దృఢత్వం, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రామకృష్ణ, రుణాల్‌రెడ్డి, రవినాయక్, కరస్పాండెంట్ నర్సిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, శరత్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి నాగునాయక్, క్లియో గ్రౌండ్ చైర్మన్ రామకృష్ణ, గుడిపాటి కృష్ణ, దాసరి భీమేష్, అర్గనైజర్లు బానుప్రకాష్, రాఘువ, నవీన్, సాయి, వేణు, రామకృష్ణ, సన్నీ, ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ.

<u>త్రిపురారం.ప్రభాతవార్త:</u>

మండలంలోని కంప సాగర్ గ్రామానికి చెందిన పడు శన బోయిన వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ నాయకులు ఆమె మృతదేహాన్ని సందర్శించి మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అవి రెం డ్లమట్టయ్య , డిసిసి సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండెబోయిన వెంకటయ్య, కొండ భాస్కర్, వెంకయ్య, కోటయ్య, యాదగిరి తదితరులున్నారు.



## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

వేసవిలో తాగునీటికి ఎద్దడి నివారణకు అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు, శనివారం ఆయన నేరేడుచర్ల లోని సిపిఐ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూగ్రామాలలో వేసవిలో నీటీ సమస్యలు ఎదురైతే గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, తాగునీటికి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని బోర్ వెల్స్,చేతి పంపులు, మోటార్స్, సింగిల్ ఫేస్ మోటార్స్ లలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే మరమ్మతులు చేపట్టాలని అన్నారు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులతో ఎప్పటికప్పుడు



సమన్వయం చేసుకోవాలని, గత వేసవిలో జరిగిన ఇబ్బందులను ఒకసారి సమీక్ష చేసుకోవాలని అనేక గిరిజనతండాల్లో పశువులకు తాగేందుకు నీళ్ళు లేక గత వేసవిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమర్రాజు వెంకట్ ఉన్నారు




## ఉమ్మడి కుటుంబ వ్యవస్థను పరిరక్షించాలి

*నేరేడుచర్ల, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



ఉమ్మడి కుటుంబ వ్యవస్థను పరిరక్షించాలని పినాకిల్ పాఠశాల ప్రిన్సిపల్ షేక్ మదర్ అన్నారు, శనివారం నేరేడుచర్ల లో ని పినాకిల్ పాఠశాలలో నిర్వహించిన గ్రాండ్ పేరేంట్స్ కార్యక్రమం లో మాట్లాడుతూ బంధుత్వాలు, కుటుంబ వ్యవస్థ రోజు రోజుకు నశించిపోతుందని అందుకే రోజు రోజుకు ఓల్డ్ ఏజ్ హోం ల సంఖ్యలు పెరుగుతూ పోతున్నాయని, బాల్యం నుండే మార్పు రావాలి,బందాలు పెరగాలి, అమ్మమ్మ, నానమ్మ ల కథలు వినాలి, తాతయ్య నేర్పే మర్యాదలు నేర్వాలి, కుటుంబం లో ఉండే ఆనందం తెలపాలి, అది మనింటినుండే ప్రారంభం కావాలి, కలసి బోజనం చేసి, కలసి ముచ్చటించడం నేర్పిఉమ్మడి కుటుంబ వ్యవస్థను కాపాడాలన్నారు. అనంతరం విద్యార్థి,విద్యార్థులు ప్రదర్శించిన సాంస్క ృతిక కార్యక్రమాలు అలరించాయి, అమ్మమ్మ, నానమ్మ, తాతయ్యలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, పురప్రముఖులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మిర్చి క్వింటాళ్ల కు రూ 25,000 ఇచ్చి రైతులను ఆదుకోవాలి

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*

మిర్చి క్వింటాళ్ళ కు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర ఇచ్చి మిర్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కంబాల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా నాయకులు ఎల్లావుల రాములు లు అన్నారు శనివారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో మిర్చి రైతులను ఆదుకోవాలని కోరుతూ హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు కి వినతి పత్రం అందించి వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన మిర్చి రైతులను ఆదుకోవాలని కోరారు, మిర్చి పంటకు పెట్టుబడులు గణనీ యంగా ఎకరాకు ఒక లక్ష 80 వేల నుండి రెండు లక్షల వరకు ఖర్చు వస్తుందని వారన్నారు. దిగుబడి మాత్రం ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్లు మాత్రమే వస్తుందని, ప్రస్తుతం మార్కెట్లో మిర్చి ధర క్వింటాళ్ కు రూ 10 వేల నుంచి 12 వేలు మాత్రమే ధర ఉండడం వల్ల రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలని రైతులకు సూచిస్తున్నారు కానీ మిర్చి పండించే రైతులకు పంట వచ్చే నాటికి వాటికి మార్కెట్లో గిట్టు



బాటు ధర ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికే రైతాంగం పీకల్లోతు అప్పులోకి కూరుకు పోయిందని, మిర్చి రైతులందరూ ఎక్కువ మంది కౌలుదారులేనని పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యక్తుల వద్ద అప్పులు తీసుకొచ్చి పంటలు చేశారని వారిని తక్షణమే ప్రభుత్వాలు ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య, జక్కుల రమేష్, జడ వెంకన్న, ఎల్లావుల రమేష్, కుడి తొట్టి స్వామి బంటు శ్రీనివాస్ తదిత రులు పాల్గొన్నారు

## శ్రీవెంకటేశ్వరునికి ఘనంగా పారాయణములు, అభిషేకములు

*మేళ్లచెరువు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం లో, ప్రియానగర్లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు,అభిషేకములు, అర్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో నరగిరినాధుని రంగభట్టరాచార్యులు,సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష



ణమాచారు ్యలు,నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్య లు,జోష్యుల శ్రీరామచంద్రమూర్తి,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య,మారేపల్లి పవ న్కువ ూరాచా ర్యులు,బొర్రా రాజగోపాలంతోపాటు అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## స్పందనలో ఘనంగా వీడ్కోలు దినోత్సవం

*నేరేడుచర్ల ఫిబ్రవరి 21 ప్రభాతవార్త*



నేరేడుచర్ల లోనిస్పందన జూనియర్ కళాశాల లో శనివారం వీడ్కోలు దినోత్సవం అత్యంత ఘనంగా జరుపుకున్నారు, ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గత రెండు సంవత్సరాలుగా విద్యనభ్యసించిన సమయంలో జరిగిన తీపి గుర్తులను తోటి విద్యార్థులతో అధ్యాపకులతో గుర్తు చేసుకున్నారు, విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్క ృతి కార్యక్రమాలు అలరించాయి, కళాశాల ప్రిన్సిపాల్ యడవల్లి వెంకటరెడ్డి మాట్లాడుతూ మార్చ్ 5 నుండిజరగబోయే ఇంటర్ వార్షిక ఫలితాలకు విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించాలని తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.అనంతరం రాష్ట్రస్థాయిలో ఎంపీసీలో భాగంలో466/470 రెండవ ర్యాంక్ స్థానం సాధించిన కళాశాల విద్యార్థిని బండ పూజిత అభినందించి మెమెంటో అందజేశారు కట్ట ప్రవీణ్ రెడ్డి అధ్యాపకులు సతీష్ ,శ్రీధర్ , శ్రీనివాస చారి, లింగారెడ్డి , శ్రీను, నగేష్, వెంకటేశ్వర్లు, బాలకృష్ణ,ప్రభాకర్,సైదిరెడ్డి ,ఆంజనేయులు, నాగ ప్రసాద్ పాల్గొన్నారు.

## పరీక్ష ఏర్పాట్లు చేస్తున్న ప్రిన్సిపల్ అధ్యాపకులు

*హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :*

నేడు జరిగే గురుకుల పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి202425 విద్యా సంవత్సరానికి ఐదవ తర గతిలో ప్రవేశాలకు నేడు అనగా ఆదివారం హుజూ ర్ నగర్ పరిధిలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ కళాశాలలో నిర్వహించ బోయే ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రిన్సిపల్ దున్న వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ పరీక్షా కేంద్రంలో 500 మంది విద్యా ర్థులు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు హాజరు కానున్నారని తెలిపారు విద్యార్థులు 10 గంటల లోపు పరీక్ష కేంద్రంలో కి అనుమ తిస్తామని తెలియ జేశారు. హాల్ టికెట్ తో పాటు ప్యాడ్, బాల్ పాయింట్ పెన్ లను తమ వెంట తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు. ప్రవేశ పరీక్ష పూర్తిగా ఓఎంఆర్ పద్ధతి లో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రంలో విద్యార్థుల కోసం ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా ముందుగా అన్ని ఏర్పా ట్లు చేసి జాగ్రత్తలు తీసుకున్నా మని వివరించారు



## ఫతేపురం పెంచికల్ దిన్న రహదారిని తారు రోడ్డు నిర్మించాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



నేరేడుచర్ల మండలంఫతేపురం నుండి పెంచికల్ దిన్న వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర ఉన్న లింకు రహదారిని తారు రురోడ్డు నిర్మాణం చేపట్టాలని పెంచికల దిన్న మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ కోరారు. ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత 20 సంవత్సరాల క్రితం పెంచికల్ దిన్న నుండి ఫతేపురం వరకు ప్రజల రాకపోకల అవసరాల దృష్ట్యా జన్మభూమి పథకం ద్వారా మెటల్ రోడ్డు నిర్మాణం చేపట్టినప్పటికీ ప్రస్తుతం అది గుంతల మయంగా మారి వాహన రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉందని , ఫతేపురం నుండి పాఠశాలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పశు వైద్యశాలకు తదితర వ్యవసాయ అవసరాల నిమిత్తం తరచూ రాకపోకలు జరుగుతున్నప్పటికీ రోడ్డు పునర్నిర్మాణం చేపట్టకపోవడంతో వెళ్లే రాకపోకలు తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చొరవ తీసుకొని తారు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు

## విద్యతో పాటు క్రీడలలో రాణించాలి

*నేరేడుచర్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యాతో పాటు క్రీడలలో రాణించాలని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ దేవరశెట్టి సత్యనారాయణ అన్నారు, శనివారంస్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల ుశారీరక మానసిక వికాసానికి దోహదపడతాయని అన్నారు నిత్యజీవితంలో శారీరక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని పేర్కొన్నారు, అనంతరంనిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు , విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్ శ్రీవిద్య డీజియం సుధాకర్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ఆర్ఐ సుజిత డీన్ విజయ్ కృష్ణ ప్రీ ప్రైమరీ ఇంఛార్జ్ శైలజ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పొట్టిమర్రి వాగు ప్రవాహంలో అర్ధనగ్న ప్రదర్శనతో జె.ఎ.సి నిరస

*రాజాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

ఎన్నికల ముందు ఎన్నికల తర్వాత ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీని నెరవేర్చకుండా రాజపేట మండలానికి మొండి చేయి చూపుతూ రైతుల, ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని రాజపేట మండల రైతు జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జస్వంత్ అన్నారు. 15వ, ప్యాకేజీ ద్వారా రాజపేట మండలంలోని గొలుసుకట్టు చెరువులు నింపుతానని కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పి వృధాగా నీటిని కిందికి వదులుతున్నారని జేఏసీ గౌరవ అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ లతో కలిసి జస్వంత్ విమర్శించారు. శనివారం రాజపేట మండలం పొట్టిమర్రి వాగు నీటి ప్రవాహంలో అర్థం నగ్న ప్రదర్శన చేస్తూ రైతులతో కలసి ప్రభుత్వానికి బీర్ల ఐలయ్యకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పార్టీలకతీతంగా నమ్మి ఓట్లు వేసిన రైతులకు ప్రజలను మోసం చేయొద్దన్నారు. జస్వంత్, గౌరవ



అధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, కోయ మధు, కుమ్మరి లక్ష్మణ్, పాండవుల బిక్షపతి, బీరయ్య, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య గౌడ్, దిడ్డి నర్సింలు, పాముకుంట మాజీ ఎంపీటీసీ ఎడ్ల నరేష్ రెడ్డి, రాజపేట మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల్ల ఉపేందర్, టిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు పల్లె సంతోష్, ఆత్మ చైర్మన్ మేక వెంకటేశ్వర్ రెడ్డి, బిళ్ళకుదురు రాజు, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుంటి కృష్ణ, మాజీ సర్పంచి ఇంజ నరసయ్య, ఉల్లి రమేష్, అంకతి సుదర్శన్, కిష్టయ్య, సిద్ధులు, మహేష్, పుల్లయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేటు ఖాళీ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

*ఆలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

ప్రభుత్వ ప్రైవేటు ఖాళీ స్థలాలను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ అన్నారు. శనివారం మెయిన్ రోడ్డుపై పాల కేంద్రంపై ఉన్న ఖాళీ స్థలాలపై డబ్బాలు ఏర్పాటు చేస్తున్న స్థలాల ను సందర్శించరు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ . ప్రభుత్వ మరియు ప్రైవేటు స్థలాలను డబ్బాలు ..మట్టి కుప్పలు ఇతరత్రా నిర్మాణాలు చేపడుతూ కబ్జాలు చేస్తున్నారని ,. పాలకేంద్రం ఎదురుగా ఖాళీ స్థలంలో కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు డబ్బాలు ఏర్పాటు చేస్తూ స్థలాన్ని ఆక్రమించారని పాల కేంద్రాన్ని సందర్శించి



,పోలీసు మరియు మున్సిపల్ సిబ్బంది సహకారంతో కబ్జాలను తొలగించారు.. అక్రమంగా పోసిన మట్టి కుప్పలను తీసి వేయించారు..ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ డైరెక్టర్ బత్తుల.నరేందర్ రెడ్డి, పాల సంఘం చైర్మన్లు పెద్దిరెడ్డి. భాస్కర్ రెడ్డి, పసుల సతీష్ రెడ్డి పాల్గొన్నారు.

## నమిల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

*రాజాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*



జీవిత సత్యాన్ని ఆవిష్కరిస్తూ నైతిక విలువలతో బతుకు విలువ తెలిపే దిక్సూచి ఉపాధ్యాయుడని నమిల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నమిల భరత్ కుమార్ గౌడ్ అన్నారు. శనివారం స్వపరిపాలన దినోత్సవం జరుపుకున్న సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశాభివృద్ధికి పిల్లల భవిష్యత్తు తోడ్పడాలని, వేసవిలో ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేయాలని మొక్కల పెంపకం చేపట్టాలని విద్యార్థులకు చెప్పారు. కలెక్టర్ గా పంజా చైతన్య, ప్రధానోపాధ్యాయులుగా ఎం. సాత్విక, సర్పంచిగా చందన, ఉపాధ్యాయులుగా వరుణ్, మణికంఠ, హారిక, పరమేశ్వరి, తనుజ, లక్ష్మీ ప్రియ చక్కగా వ్యవహరించారు. న్యాయ నిర్ణయాలుగా ఉపాధ్యాయులైన హేమమత, ఎం. భార్గవి, రజితలు వ్యవహరించారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి అభినందించారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

*మాడుగులపల్లి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.*

మండలం లోని, అభంగా పురం గ్రామానికి చెందిన కోరే లలిత, వయస్సు (47) కడుపు నొప్పి, ఆర్థిక భారం తో,జీవితం పై విరక్తి చెందిన ఆమె,ఫిబ్రవరి 10 తారీకు నాడు మధ్యాహ్నం ముడున్నర గంటలకుసమయంలో పురుగుల మందు తాగి స్పృహ కోల్పోగా, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి, చికిత్స అందిస్తుండగా శనివారం ఉదయం ఏడుగంటల సమయం లో చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలియ పరచగా, మృతురాలి పెద్ద కుమారుడు కోరే రాజేష్ పిర్యాదు మేరకు మాడుగులపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కృష్ణయ్య తెలిపారు.మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన రాంజీ నాయక్ చౌహాన్

*రాజపేట, ఫిబ్రవరి 22*



రాజాపేట మండలం పుట్టగూడెం తండాలో ఇటీవల భూక్యా భుకులు అనారోగ్యంతో మరణించగా కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించాలని కోరుకుంటూ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా కల్పించి 50 కిలోల బియ్యంను యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్ నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్యానాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్, మండల సీనియర్ నాయకులు సీతారాం నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ నాయక్, రాజేష్ నాయక్, ప్రవీణ్ నాయక్, రాజేందర్ నాయక్, నామ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మంకీ గన్ కు భలే గిరాకి ఎగబడి కొంటున్న రైతులు ప్రజలు

*రాజపేట, ఫిబ్రవరి 22*

కోతుల బెడత తీవ్రంగా ఉండడంతో ప్రజలు, రైతులు నివారణ కోసం రాజపేట మండలలంలో మంకీ గన్ లకు గిరాకీ ఉంది. ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి మంకీ గన్ లను 200 రూపాయలకు విక్రయిస్తుండడంతో పంటలను కాపాడుకునేందుకు సేద్యం చేసిన కూరగాయలను రక్షించుక ునేందుకు ఇంట్లోని వస్తువ ులను దక్కించ ుకునేందుకు రైతుల ప్రజలు చేస్తున్న



ప్రయత్నం హాలో భాగంగా మంకీ గన్ లను కొంటున్నారు. పనిచేసే విధానాన్ని పరిశీలించి కొనుగోలు చేస్తున్నారు.




## పొట్టిమర్రి బ్రిడ్జి త్వరగా నిర్మించాలి

*రాజాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.*



.పొట్టిమర్రి బ్రిడ్జి తొందరగా పూర్తి చెయ్యాలని యాదగిరిగుట్ట నుంచి రాజాపేట వచ్చే ప్రజలకు, ప్రయాణికులకు చాలా ఇబ్బంది పడుతూ వెళ్లాల్సి వస్తుందని వి. హెచ్. పి. జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ కుమార్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాత్రి సమయంలో వాగుని చూసి, గుంతలు తేలిన ఇనుప చూవ్వల పరిస్థితితో స్థానికులు భయాందోళనకు గురై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాజాపేటకు వెళ్లే ప్రజలు వాగును చూసి బయపడుతూ ప్రాణాలు అరితేతిలో పెట్టుకొని వెళ్లాల్సి వస్తుందని ఈ విషయంపై స్పందించి ఆలేరు ఎమ్మెల్యే విప్ బీర్ల అయిలయ్య పొట్టి మర్రి రాజాపేటకు వెళ్లే బిర్జు పూర్తి చెయ్యాలని కోరారు.

## రాజపేట మండలంలో అక్రమంగా మట్టి, ఇసుక, బియ్యం తరలింపు

*రాజాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవా*

రాజపేట మండలంలో ఆ అక్రమ ఇసుక, మట్టి, బియ్యం దందా రోజురోజుకు వివిధ పార్టీల పెద్దల మద్దతుతో పెరిగిపోతూనే ఉంది. రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ వ్యాపారం అధికారుల పోలీసుల నిర్లక్ష్యంతో మూడు పువ్వులు ఆరు కాయలు ఉన్నట్లుగా విరాలజిల్లుతోంది. అదేమిటి అని అడిగిన వారు బెదిరింపులకు గురవుతున్నారు. లక్షల రూపాయల నుండి కోట్ల రూపాయల వరకు ఈ దందా నిత్యం కొనసాగుతూనే ఉంది. బేగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో నరసింహులు గుట్ట అక్రమ మట్టి తరలింపుతో సగం మాయమైపోయింది. కానీ ఇప్పటివరకు రెవెన్యూ మైనింగ్ అధికారులు ఒక్క ట్రాక్టర్ మట్టి అనుమతి కూడా ఇవ్వలేదు. సర్వే నెంబర్ 216 లోని పోరంబోకు మట్టిగుట్ట దొంగల చేతిలో కరిగిపోతూ వస్తుంది. ఇంకే కాకుండా మండలంలోని పలు గ్రామాలలో ఇసుక రవాణా ఇష్టం వచ్చినట్లుగా జరుగుతుంది. చెక్ డాములు నీటి ప్రవాహము లాంటివి ఇవేవీ అక్రమ ఇసుక దందా చేసే వారికి కనబడడం లేదు. వీటితోపాటు బెల్టు షాపుల ద్వారా మద్యం విక్రయం చెప్పనలవి గా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.

## బీజేపీ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో జోరందుకున్న ప్రచారం.

*రాజాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

ఈనెల 27వ తేదీన జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం రాజపేట మండల కేంద్రంలోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాల, కుర్రారం,పారుపల్లి,బేగంపేట, చల్లూరు హై స్కూల్ లో జిల్లా మహిళా మోర్చ అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర ఆధ్యర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్గు రాణిరాంరెడ్డి, మాధవి లక్కాకుల, బూర్గు లాస్య, ప్రవళిక, దాచపల్లి శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు..

## 24వ, తేదీన రాజపేటలో చికెన్ మేళా

*రాజపేట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త*

ఈనెల 24వ తేదీన మండల కేంద్రమైన రాజపేటలో చికెన్ మేళ కోడిగుడ్డు ఉచిత పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలేరు శ్రీ వెంకటేశ్వర ఐచరీస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బొల్ల రాఘవరెడ్డి తెలిపారు. శనివారం ఆయన వివరాలు చెబుతూ సుమారు మూడు క్వింటాళ్ళకు పైగా చికెన్ ఫ్రై బాయిల్డ్ ఎగ్ ఉచితంగా పంపిణీ చేపట్టనున్నట్లు వివరించారు. బర్డ్స్ లు పై వస్తున్న పుకార్లను తిప్పికొట్టేందుకు ఉచిత చికెన్ ఫ్రై కోడిగుడ్డు పంపిన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సాయంత్రం 4 గంటలకు ఈ కార్యక్రమం రాజపేటలో ప్రారంభమవుతుందని చెప్పారు.

## బిజెపి గెలుపుతోనే సమస్యలు పరిష్కారం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రానున్న నల్గొండ ఖమ్మం వరంగల్ నియోజకవర్గ ఉపాద్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ పార్టీ ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు శానంపుడి సైదిరెడ్డి అన్నారు.సూర్యాపేట యస్.వి ఇంజనీరింగ్ కళాశాల ,కోదాడ లోని కె ఆర్ ఆర్ ప్రభుత్వ కళాశాలలో పలు ఉపాద్యాయ సంఘాల తో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు.జాతీయ విద్యా విధానాలను శాస్త్రీయంగా, ప్రస్తుత సాంకేతిక పరిస్థితులకు అనుకూలంగా తీర్చిదిద్దేందుకు కేంద్రంలోనే ్ర ప్రభుత్వం రూపొందిస్తున్నదని , ఉపాద్యాయ మిత్రులు రాబోయే తరాలకు మార్గదర్శిగా ఉండే ప్రభుత్వ ప్రతినిధిని బీజేపీ పార్టీ



ఎమ్మెల్సీ అభ్యర్థిని భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ రాష్ట్ర నాయకులు తీకుళ్ళ సాయి రెడ్డి , డా.మురళీధర్ రెడ్డి, నూనె సులోచన , బొలిషెట్టి కృష్ణయ్య గారు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్య సాధనకై కృషి చేయాలి

నూతనకల్. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త..

విద్యార్థులు లక్ష సాధనకై నిరంతరం కృషి చేయాలని ఎస్సై మహేంద్రనాథ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులకు కరెస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఐ ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తుపై కావలసిన పునాదులను ఈ దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడంలో నాగార్జున ఉన్నత పాఠశాల ఎల్లప్పుడూ ముందుంటుందని,భారతీయ సాంస్కృతిక, సాంప్రదాయాలతో పాటు నైతిక విలువలను తెలియజేస్తూ విద్యార్థులను అన్ని రంగాలలో రాణిస్తున్న యాజమాన్యానికి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు.విద్యార్థులు పదవ తరగతిలో 100 ఉత్తీర్ణత



సాధించడంతోపాటు అత్యధిక మార్కులు సాధించి రాష్ట్రవ్యాంకు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మొహమ్మద్ మథిన్, యశ్వంత్,రమేష్, సౌమ్య, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, మోనిక, సునీత,యాస్మిన్, హేమలత,ప్రియాంక,పావని, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఉపాధ్యాయులంతా ఐక్యం కావాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)



ఎన్నో ఏళ్ళుగా బీసీలు అగ్ర వర్ణాల జెండాలు అజెండాలు మోసేవారుగా ఉన్నారని బీసీల ఓటు బీసీలకు వేసి గెలిపించడం వల్ల అది బీసీల అభివృద్ధికి తోడ్పడుతుందని రిటైర్డ్ ఐఎఎస్, బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం అధ్యక్షులు టి.చిరంజీవులు అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్సీ పూల రవిందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శనివారం స్థానిక జీవివి ఫంక్షన్హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలను చైతన్యం చేసి రాజ్యాధికారం సాధించేందుకు బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం ఏర్పడిందన్నారు. తమ ఫోరం ఆధ్వర్యంలో సమాజంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను వివరిస్తూ బీసీలను చైతన్యం చేయడం జరుగుతందన్నారు. అలాగే కుల గణన కోసం పోరాడడంతో పాటు బీసీ జనాభాను తగ్గించడంతో రీ సర్వే కోసం పోరాడి విజయం సాధించామన్నారు. రిజర్వేషన్లు లేక బీసీలు అన్ని రంగాల్లో నష్టపోతున్నారని బీసీలకు కేటాయించే బడ్జెట్ చాయ్ కోసం కేటియించే బిల్లు కంటే తక్కువ అన్నారు. బీసీలు రాజ్యాధికారం చేపట్టాలని బీసీల గెలుపు రాష్ట్రాన్ని మలుపు తిప్పుతుందన్నారు. బీసీలుగా ముగ్గురు అభ్యర్థులు బరిలో ఉన్నారని పూల రవిందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయడంతో పాటు ఇతర ప్రాధాన్యత ఓట్లను కూడా బీసీ అభ్యర్థులకే వేయాలని ఉపాధ్యాయులను కోరారు. మేధావులైన ఉపాధ్యాయులు తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలను నిరంతరం ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడుతూ గతంలో ఎమ్మెల్సీగా పనిచేసే ప్రభుత్వముతో పోరాడి ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి సాధించడంతోపాటు అనేక రకాల సమస్యలను పరిష్కరించిన పూల రవీందర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ధశరథరామారావు, గాలి మురళి, భూతం యాకమల్లు, మట్టపల్లి రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎం ఎల్ సి ఎన్నికల లో బిజెపి అభ్యర్థిని గెలిపించాలి

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి

నేరేడుచర్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

నల్గొండవరంగల్ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్త రెడ్డిని గెలిపించాలని జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి కోరారు, శనివారం నేరేడుచర్లలో ని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలో బిజెపి అభ్యర్థి గెలుపు కాంక్షిస్తూ నిర్వహించిన ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి సర్వోత్త రెడ్డి ని గెలిపించాలన్నారుఈ కార్యక్రమంలో ఎం ఎల్ సి ఎన్నికల అసెంబ్లీ ఇంచార్జ్ ప్రభారీ రుక్మారావు, అసెంబ్లీ ఎన్నికల కన్వీనర్ బాల వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు కోణతం నాగిరెడ్డి, పాలకవీడు మండల అధ్యక్షులు నరి నాయక్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రెంటాల సోమయ్య మృతి బాధాకరం

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు చెన్నయ్య

హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :



హుజూర్ నగర్ పట్టణం లోని గోవిందాపురంలో ఇటీవల గుండె పోటు తో మరణించిన రెంటాల సోమయ్య కుటుంబాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి.చెన్న య్య శనివారం పరామ ర్శించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ రెంటాల సోమ య్య మాలల హక్కుల కోసం చేసిన కృషి మరువలేనిదని అన్నారు. వారి కుటుంబ సభ్యు లను ఓదార్చి ప్రగాఢ సానుభూ తిని తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ హైకోర్టు పి.పి పల్లె నాగేశ్వరరావు సూర్యాపేట డిప్యూటీ డిఎం హెచ్ఓ చంద్ర శేఖర్, డాక్టర్ కందుల గోవింద్, మాల మహా నాడు నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు, ఇట్టిమల్ల బెంజిమెన్, ఇట్టిమల్ల శ్రీను, రాంబాబు, వినోద్, విమన్ పాల్గొన్నారు.




## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

మోతె.. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త..



.మండలంలోని రావికుంట తండా ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్స వం ను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది. ఈ స్వపరిపాలన దినోత్స వం లో భూక్య కార్తిక్ జిల్లా కలెక్టర్ గా, బుక్య చేతన్ జిల్లా విద్యాశాఖ అధికారిగా, సాహితి మండల విద్యాధికారిగా ,కవిత ప్రధానోపాధ్యాయురాలు గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్.విజయ, ఉపాధ్యాయులు సిహెచ్ .సింహాద్రి , కె.సైదులు, ఎస్ఎంసి చైర్మన్ శోభ, విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు, పాల్గొన్నారు.

## ఘనంగా చింతల జన్మదిన వేడుకలు

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



:భువనగిరి పట్టణ కేంద్రంలోని రాయగిరి ఎక్స్ రోడ్ వద్ద శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు చింతల యువసేన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. .ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,ఓం ప్రకాష్,మాజీ జడ్పీటీసీ సందేల సుధాకర్,ఎంపీపీ కేశవపట్నం రమేష్,డాక్టర్ ర్యకల శ్రీనివాస్,చెన్న మహేష్,గదే శ్రీనివాస్,చిందం మల్లికార్జున్, బొమ్మారపు సురేష్,మాజీ ఎంపీటీసీ సామల వెంకటేశ్, జడల యశీల్ గౌడ్,కస్తూరి పాండు,బోయిని పాండు,బతక అశోక్,ఎడ్ల భారత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చింతల యువసేన ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సామ రాజేందర్ రెడ్డి,కుతాడి సురేష్, విజయ్,బాలరాజు,గాజుల నవీన్,పల్లపు రాజు,హరీష్,వరస మదు, కవాడి నవీన్,అబ్దుల్ ఇర్ఫాన్,మోతే మనోహర్,నాగారం నరేష్ పాండు,రాజు,పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

అడ్డగూడూరు, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త:



అడ్డగూడూరు మండలంలో ఇటీవల మరణించిన మృతుల కుటుంబాలను శనివారం మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. పట్టణ కేంద్రానికి చెందిన వడకల రాంరెడ్డి మాతృమూర్తి రాములమ్మ, బండ కొమురయ్య తల్లి బండ నర్సమ్మ, బాలెంల నర్సింహ మాతృమూర్తి బాలెంల సాలమ్మ మృతి చెందారు. లక్ష్మీదేవికాల్వ మాజీ సర్పంచ్ చెరుకు సామేలు దశదినకర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు, వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శ్రీరాముల అయోధ్య, నాయకులు సత్యం గౌడ్, జనార్దన్ రెడ్డి, దేవగిరి, ఆంటోని, ఆనంద చారి బాబుమహాజన్, పరమేష్, కిరణ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కందాల రంగన్న ఆశయ సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా స్వర్గీయ కందాల రంగారెడ్డి తన ప్రాణాలను సైతం అర్పించారని సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎజహాంగీర్లు అన్నారు. స్వర్గీయ కందాల రంగారెడ్డి 40వ వర్ధంతి వేడుకలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రంగారెడ్డి స్మారక భవన్‌లో, పంతంగి, రెడ్డిబావి గ్రామాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి విగ్రహానికి, స్తూపానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగారెడ్డి ఎర్రజెండా నీడలో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి రంగారెడ్డి చేసిన సేవలను కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం, గీత కార్మికుల సంక్షేమానికి నిరంతరం పాటుపడిన ఘనత రంగన్నకే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా, గడ్డం వెంకటేశం, రాగీరు కిష్టయ్య, గోశిక కరుణాకర్, గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు, తడక మోహన్, చింతల



సుదర్శన్, బోయ యాదయ్య, బొజ్జ బాలయ్య, చీరిక సంజీవరెడ్డి, చిరిక అలివేలు, సాదిమూలం నందీశ్వర్, చెరుకు లక్ష్మయ్య, చిట్యాల బుచ్చిరెడ్డి, నందగిరి వసంత, రొడ్డ సోని, కొంతం సుశీల, జక్కిడి రాంరెడ్డి, బోదాసు వెంకటేశం, జంగయ్య, మాజీ సర్పంచు బీమిడి ప్రభాకర్‌రెడ్డి, రత్నం శ్రీకాంత్, గుండ్ల మహేష్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, జక్కిడి రమణారెడ్డి, బీమగోని బాలరాజు, రంగారెడ్డి కుటుంబ సభ్యులు, సిపిఎం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

మండలంలోని మక్త అనంతారం గ్రామంలో గల శ్రీ మహాదేవ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే బ్రహ్మోత్సవాల కరపత్రాలను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జరిగే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 26న శివపార్వతుల స్ కళ్యాణ మహోత్సవం 27వ తేదీన రథోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు బ్రహ్మోత్సవాల నిర్వాహకులు తెలిపారు. ఈ



కార్యక్రమంలో బాల బోయిన బాల నర్సింహ్మా, ధర్మబోయిన జంగయ్య, శ్రీరాం జంగయ్య, గ్యార పెంటయ్య, మారబోని వర్మ, పుట్ట జనార్ధన్, పసులాది శ్రీనివాస్, గ్యార సుధాకర్, ధర్నా బోయిన పెంటయ్య, దొంతన బోయిన వెంకటేష్, పసులాది శేఖర్, ధర్మబోయిన శ్రీను, బాక్త రవికుమార్, బత్తుల రాజు తదితరులు ఉన్నారు.

## సరస్వతి విద్యాలయంలో 21వ వార్షికోత్సవ వేడుకలు


ఆత్మకూరు(ఎం) ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మండలంలోని జెఎసి పంక్షన్ హాల్ లో సరస్వతి విద్యాలయం పాఠశాల 21వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా రచయిత సంఘం అధ్యక్షుడు పొరెడ్డి రంగయ్య, మండల విద్యాధికారి కొత్త మహాదేవ రెడ్డి, సీపీస్ హెడ్మాస్టర్ దాం దయాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ క్రమ శిక్షణతో కూడిన విద్య విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ క్రమశిక్షణగా విద్యాభ్యాసన చేయాలని అమ్మ ఒడి నుండి గుడి లాంటి బడి ద్వారానే విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని కాబట్టి తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి కావాల్సిన ప్రోత్సాహకం గురువులతో పాటు తల్లిదండ్రులు అందిస్తూ విద్యార్థులను ముందుకు నడిపించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పంజాల నర్సయ్య గౌడ్, కరస్పాండెంట్ తౌర్ర విష్ణు, వైస్ ప్రిన్సిపాల్ ఐలయ్య, నాయకులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, మాజీ సర్పంచ్ లు యాస లక్ష్మారెడ్డి, బీసు చందర్ గౌడ్, జన్నాయికోడే నగేష్, మాజీ ఎంపిటిసి యాస కవిత ఇంద్రారెడ్డి, బ్రిలియంట్ స్కూల్ ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ బూడిద శేఖర్ గౌడ్, ఉపాధ్యాయులు విష్ణు, యాసిన్, సుధాకర్, సంతోష, సంధ్య, మాధవి, లలిత, మహేశ్వరి, మమత, అపరాజిత, శైలజ, లక్ష్మీ, ఉపేంద్ర, మానస, గంగ తదితరులు పాల్గొన్నారు.

## దోశలో బొద్దింక

భువనగిరి రూరల్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



టిఫిన్ చేద్దామని వెళ్లిన వినియోగదారుడు హోటల్లో దోష తింటుండగా బొద్దింక ప్రత్యక్షమైన సంఘటన భువనగిరిలో చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాలిలా శనివారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న హోటల్లో టిఫిన్ చేద్దామని వెళ్లి దోశ ఆర్డర్ చేసిన వినియోగదారుడు తను తింట ఉన్న దోశలో బొద్దింక రావ దంతో అవాక్కై హోటల్ యజమాని పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో యాజమాన్యం అతనిని బ్రతిమాలి బొద్దింక ఉన్న దోషను బయట పడేసినట్లు సమాచారం. గతంలో కూడా ఇదే హోటల్లో సాంబార్లో తోక పురుగులు, వచ్చినట్లు పలువురు చర్చించుకుంటున్నారు. భువనగిరి పరిధిలోని హోటళ్లలో ఇలాంటి సంఘటనలు పదే పదే జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు చేసి యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడంతో హోటల్ యజమానులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సంఘటనలు పునరావృతం అవుతుండడం పట్ల అధికారులపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా అధికారులు స్పందించి నాణ్యత పాటించని హోటళ్లను మూసివేసే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

బీబీనగర్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:



మండలంలోని పడమటి సోమారం గ్రామంలో గల శ్రీ లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి ఊరేగింపు సేవ, ఎదుర్కోళ్ళు అనంతరం శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఈవో జి. నరేందర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తీ, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొట్టోల్ల శ్యామ్ గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, నాయకులు గోలి నరేందర్ రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్, బందారు ఆగమయ్య గౌడ్ ఆలయ కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య, ఆలయ కమిటీ సభ్యులు ఆల్వ గోపాల్ రెడ్డి, ఆరేటి బలరాం, వంటల శ్రీశైలం యాదవ్, నడికుడి వెంకటేష్, కొమ్మగోని భాస్కర్ గౌడ్, గోరుకంటి సుజాత, అర్చకులు రామ్ సింగ్, పుణ్యాసింగ్, ఎలమంచి రాజశేఖర్ శర్మ నాయకులు బద్దం వాసుదేవరెడ్డి, సోమశివ, దేశం విజయ్, దూడల మధు గౌడ్, శ్రీకాంత్ సతీష్ నాయక్, బసవయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




## మహా శివరాత్రి కరపత్రాల ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినం రోజున నిర్వహించే 51వ వార్షిక మహాశివరాత్రి మహోత్సవాల కరపత్రాలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహా శివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను సైతం ఎమ్మెల్యేకు అనువంశిక ఉత్సవాల నిర్వాహకులు ఉప్పల కృష్ణగుప్తా అందజేశారు. కాగా మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టినట్లు కృష్ణగుప్తా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల కేదారినాథ్, అశోక్‌కుమార్‌గుప్తా తదితరులున్నారు.

## ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



విద్యార్థినీ, విద్యార్థులు చిన్నతనం నుంచే కష్టంతో కాకుండా ఇష్టంతో ఉన్నత విద్యను అభ్యసించేలా కార్యాచరణ రూపొందించుకోవాలని చౌటుప్పల్‌లోని బిసి కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు కలెక్టర్‌గా టి.నందు, డిఇఓగా భరత్, ఎంఇఓగా అమేషా, ఎంఎన్ఓగా సరయు, కాంప్లెక్స్ హెచ్‌గా చరణ్, ఎపిడిఓగా తేజశ్రీలు వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించడంతోనే ఎంచుకున్న లక్ష్యంను అధిగమించవచ్చన్నారు. ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ఈ సందర్భంగా బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఎపిపిసి చైర్ పర్సన్ ఎం.అరుణ, ఉపాధ్యాయులు ప్రభావతి, అన్నపూర్ణ, దుర్గాబాయి, సవిత తదితరులు పాల్గొన్నారు.

## ఐరా గ్లోబల్ స్కూల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

చౌటుప్పల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 13వ వార్డులోని కళ్లెం పెంటారెడ్డి కాలనీలో గల ఐరా గ్లోబల్ స్కూల్లో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఒకరోజు పాటు అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా, ఉపాధ్యాయులుగా సమర్థవంతంగా విధులు నిర్వహించి పలువురి మన్ననలను పొందారు. జిల్లా కలెక్టర్‌గా వి.అక్షిత, డిఇఓగా తనుశ్రీ, ఎంఈఓగా వర్షిణి, పాఠశాల చైర్మన్‌గా స్ఫూర్తి, డైరెక్టర్‌గా శ్రీహరి, ప్రిన్సిపల్‌గా ప్రణీత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్‌గా అనూష, స్కూల్ ఇంచార్జీగా సంయుక్తలు వ్యవహరించారు. అనంతరం ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రెడ్డి, చైర్మన్ అరుణ, డైరెక్టర్ శ్రీకాంత్‌లు అభినందిస్తూ బహుమతులు అందజేశారు.

# గూడులేని పేదలకు అందని ఇందిరమ్మ ఇండ్లు

## సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:

పేదల కోసం గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లను పూర్తిచేసి అర్హులకు పంపిణీ చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ని డబల్ బెడ్‌రూమ్ ఇండ్లను పరిశీలించి మాట్లాడారు.గత ప్రభుత్వహయాంలో నిర్మాణం చేపట్టి ఎనిమిది ఏ ళ్లలో ముగ్గురు కాంట్రాక్టర్ లు మారినా పనులు పూర్తికాలేదన్నారు.అసంపూర్తిగా ఉన్న ఇళ్ల మధ్యలో కంప చెట్లు పెరిగి శిధిలావస్థకు చేరుకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులు ఎన్నికలముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇల్లు పూర్తి చేసి పంపిణీచేస్తారని పేదలు ఎదురుచాస్తున్నారని... ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా ఇంతవరకు పనులు చేపట్టలేదని ఆరోపించారు.నిర్మాణాలు పూర్తిచేసి అర్హులైన పేదలకి



పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన పేదలకి రేషన్‌కార్డులు ఇవ్వాలని మహిళలకు రూ 2500 బృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.హామీలు అమలు చేయక పోతే ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్లవెంకటచంద్ర,మండలకమిటీ సభ్యులు మాడూరి నరసి ంహ చారి,వెలంశెట్టి వీరస్వామి,తంగేళ్ల గోప రాజు ,సైదవ ్మ,భాస్కర్,మంగళపల్లి వెంకటమ్మ,చిలక మారుతి,చిలక సైదులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబును విమర్శించే అర్హత జగదీశ్వర్‌రెడ్డికి లేదు

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును విమర్శించే హక్కు సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డికి లేదని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు మండల వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కారా ్యలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబును తెలంగాణ నుంచి తరిమేస్తానని తెలంగాణ ద్రోహి అనడం ఆయన సంస్కారానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. దివంగత మాజీ సిఎం ఎన్‌టిఆర్ స్థాపించిన టిడిపి పార్ ్టలోనే కెసిఆర్ రాజకీయంగా ఎదిగిన విషయం జగదీశ్వర్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి ఎన్‌టిఆర్, చ ంద్రబాబు నాయుడు చేసిన కృషి తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. ఫామ్‌హౌస్ రాజకీయాలు చేస్తున్న మాజీ సిఎం కెసిఆర్‌ను ముందు ప్రజల్లోకి తీసుకు వ చ్చి ప్రజా సమస్యలపై పోరాడమని చెప్పాలని హితవు పలికారు. అధికార పార్టీని, నేతలను విమర్శించడం చేతగాక చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమో ప్రశ్నించుకోవాలన్నారు. తెలంగాణ ప్రాంతంలో టిడిపి



బలపడుతున ్న సమయంలో ఉనికి కోసం విమర్శలు చేయడం జగదీశ్వర్‌రెడ్డికే దక్కిందన్నారు. చంద్రబాబునాయుడుపై అవాకులు, చవాకులు పేలితే టిడిపి నేతల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు శీత ల రోషపతి,తమ్మిశెట్టి రాములు,చల్లా వంశీ,కీసరి నాగయ్యముదిరాజ్,బాణోతు నాగేశ్వరరావు,భూక్య బాలాజీనాయక్,రౌతు కొండలు,పోలగాని సురేష్‌గౌడ్,గుండు వెంకటేశ్వర్లుగౌడ్,గుండెబోయిన వెంకన్న,యల్లావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కట్టంగూర్ లో టిడిపి నేతల నిరసన

### జగదీశ్ రెడ్డి క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్

**కట్టంగూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై టిఆర్ఎస్ నాయకులు, మాజీమంత్రి గుంతకండ్ల జగదీశ్ రెడ్డి అణిచిత వ్యాఖ్యలు నిరసిస్తూ మండల టిడిపి ఆధ్వర్యంలో శనివారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా టిటిడిపి భువనగిరి పార్లమెంటరీ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి నూకల శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, చంద్రబాబు అంటే మీకు, మీ నాయకుడు కేసీఆర్ కు ఎందుకంత భయమన్నారు. ఒక జాతీయ స్థాయి నేత, సిఎం చంద్రబాబుపై దురుసుగా పదజాలం వాడినందున జగదీశ్వర్ రెడ్డిని గృహ నిర్బంధానికైనా వెనకాడమన్నారు. రాష్ట్ర ప్రజలు కెసిఆర్ ని ఫామ్ హౌస్ లో పెట్టారని, అయిన తీరు మారలేదు అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని, తన స్వప్రయోజనాల కోసం కుటుంబానికి దోచిపెట్టిన ఘనత టిఆర్ఎస్ కేసీఆర్ కే దక్కుతుందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు చేసింది ఏమీ లేదని శ్రీధర్ రెడ్డి విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో టిటిడిపి దళిత విభాగం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు, కట్టంగూరు మండల పార్టీ మాజీ అధ్యక్షులు బురుగు తిరుమలేష్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీపాద నంద కుమార్, మండల మాజీ కార్యదర్శి మాదగోని రామకృష్ణగౌడ్, చింతల సైదులు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మేడి ఈశ్వరమ్మ



**కట్టంగూర్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త**

కట్టంగూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన మేడి ఈశ్వరమ్మను మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా తిరిగి నియమిస్తూ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి, ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మేడేశ్వరమ్మ గతంలో కూడా మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పనిచేశారు. తిరిగి ఆమెను రెండోసారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యా యి. ఈ సందర్భంగా మేడేశ్వరమ్మ మాట్లాడుతూ తాను మండలంలో మహిళా కాంగ్రెస్ పటిష్టతకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలచే ప్రతి గడపగడపకు తిరిగి తెలియజేస్తానని వేడి ఈశ్వరమ్మ వెల్లడించారు. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావుకి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగోని మాధవికి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గాజుల సుకన్యకి, మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మ సాగర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరిలకు ఈ సందర్భంగా మేడి ఈశ్వరమ్మ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆంజనేయుని కి నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి22,ప్రభాతవార్త:



మండలంలోని గోపాలపురం గ్రామంలో ని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో నాగవల్లీ దళాలతో ఆంజనేయుని కి ఘనంగా పూజలు నిర్వహించారు.శనివారం ప్రాతఃకాలపూజ,అర్చనల అనంతరం అర్చకులు అళహరి నర్సిం హాచార్యులు స్వామివారిని ఆరాధిస్తూ నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిపారు.స్వామివారిని సింధూరంతో అలంకరించి మాన్యుసూక్తఅభిషేకం, నాగవల్లీ దళాలతో సహస్రనామార్చన,అనంతరం స్వామివారికి ఇష్టమైన వడపప్పు,బెల్లం,నారికేలం,పులిహోర,దద్దోజనంలను నైవేద్యంగా సమర్పించారు.భక్తులకు గోత్రనామాలతో అర్చనలు విశేషంగా జరిపించారు.ఆరగింపు అనంతరం నీరాజన మంత్ర పుష్పం,భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దేవాలయంలో అన్నప్రాసన,వాహనపూజలు తదితర పూజాది కార్యక్రమాలు జరిపారు. కార్యక్రమంలో ఈవో టీ.వి చలపతి,మూడుంబై అన్వేష కుమారాచార్యులు,భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## వానరానికి సంప్రదాయ బద్ధంగా అంత్యక్రియలు

హుజూర్‌నగర్ రూరల్,ఫిబ్రవరి12,



ప్రభాతవార్త:మండలంలోని వేపలసింగారం గ్రామంలో ని మిట్టగూడెం లో శనివారం అనారోగ్యంతో వానరం మృతి చెందింది. గమనించిన పరిసర వాసులు గ్రామస్తులకు తెలియజేశారు. దీంతో స్థానికులు వానరానికి సంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించారు . ట్రాక్టర్ ట్రాలీపై ఉంచి పసుపు, కుంకుమలు, పూలతో ప్రత్యేక పూజలు చేసి మేళతాలాలతో గ్రామస్తులు అందరు కలిసి మారుతిని ఘనంగా ఊరేగింపు తో తీసుకెళ్లి గ్రామశివారులో అంత్యక్రియలు నిర్వహించారు.కార్యక్రమంలో కదిర వెంకటరెడ్డి, కదిర సైదిరెడ్డి,షేక్ మోలాలి,పోశం బ్రమరెడ్డి,పోశం శ్రీకాంతరెడ్డి,కారింగుల సైదులు,సామల లక్ష్మారెడ్డి, మాలోతు శంకర్ అనుముల వెంకటేశ్వర్లు ,పెద్దారపు రవి గ్రామస్తులు పాల్గొన్నారు.

## కుటుంబ, సామాజిక విలువలు తెలుసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

విద్యార్థులకు చిన్నతనం నుంచే కుటుంబ, సామాజిక విలువలను తల్లిదండ్రులు నేర్పాలని ప్రిన్సిపాల్ పోసాని వెంకట రమణారావు అన్నారు. పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఫ్యామిలీ బూమ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలో తమ తల్లిదండ్రుల కాళ్లు కడిగి వాళ్ల ఆశీర్వాదం తీసుకున్నారు. అలాగే తల్లిదం డ్రులను శాలువాతో సత్కరించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు కుటుంబ, సామాజిక విలువలను తెలిసే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుతోపాటు మన సంస ్కృతి సంప్రదాయాలను తెలియజేస్తున్న పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీన్ ప్రేమ్‌సాగర్,ఉపాధ్యాయులు ప్రి యాంక, నాగేశ్వరరావు, న బీనా, రమాదే వి, సాజిదా, తేజస్వి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# రైతు వేదికలను చుట్టుముట్టిన కష్టాలు

**-నిర్వహణ బిల్లులను విడుదల చేయడానికి చేతులు ఎత్తేసిన అధికారులు**

**-కోట్లల్లో పేరుకుపోతున్న బకాయిలు**

**-దొరికిన చోటల్లే అప్పులు,సప్పులు చేస్తున్న ఏఈవోలు**

**-గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం**

*భువనగిరి, ప్రభాతవార్త :*

క్షేత్రస్థాయిలోని వ్యవసాయ రైతాంగానికి మెరుగైన సూచనలు, సలహాలను అందించాలనే లక్ష్యంతో నిర్మించిన రైతు వేదికలను కష్టాలు చుట్టుముట్టాయి. కొండంత ఆశయంతో ఏర్పాటు చేసిన రైతు వేదికల్లో నిర్వహణ చార్జీలను చెల్లించడానికి సంబంధిత అధికార యంత్రాంగం చేతులెత్తేసింది. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల సంక్షేమానికి అమలు చేసే ప్రతి కార్యక్రమాన్ని రైతు వేదికల ద్వారానే రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రైతులకు మెరుగైన సలహాలు, సూచనలు అందించాలనే బృహత్కర లక్ష్యంతో లక్షల రూపాయలను వెచ్చించి ఉమ్మడి నల్గొండ జిల్లాలో 314 రైతు వేదికలను నిర్మించారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 92, సూర్యాపేట జిల్లాలో 82, నల్గొండ జిల్లాలో 140 చొప్పున రైతు వేదికలను నిర్మించారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన రైతు వేదికలకు కనీసం విద్యుత్ సరఫరాను వినియోగించుకున్నందుకు చెల్లించే విద్యుత్ బిల్లులకు ప్రభుత్వం నుంచి గత 27 నెలల నుంచి పైసా నిధులు విడుదల కావడం లేదు. ఫలితంగా రైతు వేదికలో విధులు నిర్వహిస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారులు దొరికిన చోటెల్లా అప్పులు, సప్పులు చేసి నిర్వహణ పేరిట జరిగే ఖర్చులను నెట్టుకొస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ, రైతు భరోసా వంటి కార్యక్రమాలపై రాష్ట్ర స్థాయి మంత్రులతో పాటు జిల్లా ఉన్నతాధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన విషయం పాఠకులకు విధితమే. ఇంతటి ప్రాధాన్యత కలిగిన రైతు వేదికల నిర్వహణకు నయా పైసా లేకపోవడంతో గత 27 నెలలుగా సమస్యల సుడిగుండం నడుమ ఏఈవోలు ఉన్నతాధికారుల ఆదేశాలను ఖాతరు చేయకుండా నెట్టుకు రావాల్సిన దుస్థితి జిల్లాలో నెలకొంది.




ఇదిలా ఉండగా ... గతంలో రైతు వేదికల నిర్వహణకు ఒక్కొక్క రైతు వేదికకు నెలకు రూ.3వేల చొప్పున 2020 ఏప్రిల్ వరకు చెల్లించింది. వచ్చే రూ.3వేలు ఏ మూలకు సరిపోవడం లేదంటూ, కనీసం విద్యుత్ సరఫరా పొందిన బిల్లులకు బిల్లులు చెల్లించలేని దుస్థితి దాపురించిందని, పాలక పెద్దల దృష్టికి సమస్యను తీసుకుపోవడంతో మరో రూ.6వేలు పెంచుతూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2022 ఆగష్టు నెల వరకు ప్రతి రైతు వేదిక నిర్వహణకు రూ.9వేల చొప్పున విడుదల చేసింది. విడుదలైన నిధులతో రైతు వేదికలు నిర్వహించే సమావేశాల్లో పాల్గొనడానికి వచ్చిన రైతులకు టీ,బిస్కెట్‌తో పాటు నీటి సరఫరాకు ఎంతో ఉపయోగపడుతుండేవి. గత 27 నెలలుగా రైతు వేదికల నిర్వహణకు చిల్లి గవ్వ విడుదల చేయకపోతుండడంతో కోట్లాది రూపాయల బకాయిలు పేరుకుపోతున్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారుగా రూ.7.63కోట్ల నిధులు పేరుకుపోయినట్లు తెలుస్తుంది. ఇందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 92 రైతు వేదికల నిర్వహణకు గాను 2.23కోట్లు, సూర్యాపేట జిల్లాలో 82 కేంద్రాల నిర్వహణకు 1.92కోట్లు, నల్గొండ జిల్లాలో 140 రైతు వేదికల నిర్వహణకు 3.40కోట్ల నిధులు ప్రభుత్వం నుంచి విడుదల చేయాల్సి ఉంది. ఒక్కొక్క రైతు వేదికల నిర్మాణానికి లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించి క్షేత్రస్థాయిలో రైతులకు ఎంతో ఉపయోగకరమైన మెలకువలు అందిస్తున్న రైతు వేదికల నిర్వహణకు యేండ్ల తరబడి నుంచి ప్రభుత్వం నుంచి డబ్బులు విడుదల చేయకపోతుండడంతో క్షేత్రస్థాయిలోని విస్తరణ సిబ్బంది నరకయాతన అనుభవిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పేరుకుపోయిన బకాయి నిధులను సకాలంలో విడుదల చేసి రైతులకు ప్రభుత్వం ఆశించిన స్థాయిలో మెలకువలు అందేలా ఏ మేరకు చొరవ చూపుతారో వేచి చూడాల్సిందే.

# ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

*మఠంపల్లి. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులుశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరీషుని బంగారువిమాన గోపుర మహాకుంభిషేక సంప్రోక్షణకు సర్వసిద్ధం

**-నేడు ఆవిష్కరించనున్న రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి**


**-350 మంది పోలీసులతో భారీ బందోబస్తు**

**-10 నుంచి 15వేల వరకు భక్తులు పాల్గొననున్నారని అంచనా**

**-ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అప్రమత్తం**

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి భక్తులు ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఆలయ బంగారు తాపడం పంచాతల విమాన గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం రానే వచ్చింది. ఈ పంచతల గోపురం 50 సంవత్సరాల మన్నికతో 50.5 అడుగుల ఎత్తు కలిగి బంగారు నిర్మితమై ఉండి భారతదేశంలోనే అగ్రస్థానంలో నిలవడం విశేషం. దీంతో భక్తులు ఈ పుణ్యకార్యం తమ తరం ఉన్నప్పుడే జరగడం తమ పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ మహోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ఆవిష్కరించనున్నారు. శ్రీశ్రీశ్రీ వనమామలై పీఠాధిపతులు శ్రీ మధుర కవి రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ బృహత్కర కార్యం జరగనుండగా సరిగ్గా ఉదయం 11: 54నిమిషాలకు శ్రీ స్వామి వారి బంగారు విమాన గోపుర మహాకుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా స్వామి వారి బ్రేక్ దర్శనములు ఉదయము, సాయంత్రము రద్దు చేయబడ్డాయి. ఉ.గం.10 గంటల నుండి ఉచిత, టికెట్ దర్శనములు నిలిపివేశారు. స్వామి వారి నిత్యకళ్యాణము, పుష్పార్చనలు మొదలగు ఆర్జిత సేవలు సైతం రద్దు చేశారు. ఉ. 9 గంటల నుండి కొండ పైకి ఎలాంటి ప్రైవేటు వాహనములు అనుమతించబడవు. సుమారు భక్తులు 10 వేల నుంచి 15వేల వరకు పాల్గొననున్నారని అధికార యంత్రాంగం అంచనా వేసింది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ హనుమంతరావు పర్యవేక్షిస్తున్నారు. భక్తులు తమ స్వంత వాహనములను కొండక్రిందనే పోలీసు వారు సూచించిన స్థలములలో పార్కింగ్ చేయవలసిందిగా సూచించారు. భక్తుల సౌలభ్యము దృష్ట్యా 25 ఉచిత ఆర్టీసి బస్సులను నిరంతరాయముగా కొండ పైకి నడపనున్నారు. బంగారము తాపడముకు విరాళములు సమర్పించిన దాతలు తమ స్వంత వాహనములను కొండక్రిందనే పోలీసు వారు సూచించిన స్థలములలో పార్కింగ్ చేసి, దేవస్థానము వారు కేటాయించిన వాహనములలో కొండపైకి రావాల్సి ఉంటుందని సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్ నిర్వహణ దృష్ట్యా కొండక్రింద వాహన పూజలు నిలిపివేస్తున్నట్టు తెలిపారు. భక్తుల సౌకర్యార్థము సంప్రోక్షణ మహోత్సవము పూర్తి అయ్యే వరకు ప్రస్తుత ప్రసాదము కౌంటర్లలో, బస్టాండ్ వద్ద ఏర్పాటు చేయబడిన ప్రత్యేక కౌంటర్ల నందు పులిహోర ప్రసాదము ఉచితముగా ఇవ్వన్నట్లు తెలిపారు. కొండ పైన, కొండక్రింద లైవ్ టెలికాస్ట్ ఎల్.ఇ.డి. స్క్రీన్స్ ద్వారా సంప్రోక్షణ కార్యక్రమము ప్రత్యక్ష ప్రసారం సౌకర్యాన్ని ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా భక్తులకు మౌళిక వసతులలో ఎటువంటి అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు.







యాదగిరీషుని బంగారువిమాన గోపుర మహాకుంభిషేక సంప్రోక్షణ మహోత్సవం సజావుగా, వైభవోపేతంగా, రంగరంగ వైభవోపేతంగా జరిగేలా దేవాదాయ ధర్మాదాయ శాఖ, పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ తదితర శాఖలు సమన్వయంతో పనిచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, లోటుపాట్లు తలెత్తకుండా విజయంతంగా ముగిసేందుకు కంక ణబద్ధులయ్యారు. ఈ మేరకు దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి శైలజారామయ్యర్, దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీధర్, యాదాద్రి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఏ.భాస్కరరావు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన దృష్ట్యా రాచకొండ సీపీ సుధీర్‌బాబు 350 మంది పోలీసు బలగాలతో పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నట్లు తెలియజేశారు. ఎలక్షన్ అమలులో ఉన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని ఏర్పాట్లు గావిస్తున్నట్లు పేర్కొన్నారు.